జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 191 | హైదరాబాద్, మే 03 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# రాబోయే పదేండ్లలో 16 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం: కేటీఆర్

రంగారెడ్డి : ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి రంగంలో రాబోయే పదేండ్లలో రెండున్నర లక్షల కోట్ల ఆదాయం, 16 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకుడు ఉన్నందునే ఇది సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రావిర్యాల ఈ-సిటీలో రేడియంట్ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌లో మరో నూతన ప్లాంట్‌ను మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రేడియంట్ కంపెనీ నుంచి 50 లక్షల టీవీలు తయారవ్వడం గర్వంగా ఉందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎల్ఈడీ టీవీ కంపెనీ ఇది అని పేర్కొన్నారు. రేడియంట్ కంపెనీలో 3,800ల మందికి పైగా పని చేస్తున్నారని తెలిపారు. యూనిట్ ప్రారంభంలో సంవత్సరానికి 4 లక్షల టీవీలు తయారు చేద్దామని అనుకున్నప్పటికీ.. నెలకు 4 లక్షల టీవీలు తయారు చేసే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. ఇది తెలంగాణకు గర్వకారణం అన్నారు. ఉద్యోగుల్లో 53 శాతం మహిళలు ఉండగా, 60 శాతం తెలంగాణ వారే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

**సానుకూల వాతావరణం వల్లే వేగంగా వ్యాపారం..**

రేడియంట్ కంపెనీ ప్రపంచ ప్రఖ్యాతి కలిగిన శ్యాంసంగ్, వన్ ప్లస్, పానసోనిక్, అమెజాన్ స్కైవర్త్, నోకియా, మోటోరోలా లాంటి వాటిని తయారు చేస్తుందని కేటీఆర్ తెలిపారు. మా కంపెనీ ఆదాయం 35 రెట్లు పెరిగిందని కంపెనీ యాజమాన్యం తెలిపిందన్నారు. ఈ ఆదాయం పెరగడానికి కారణం.. తెలంగాణలో ఉన్న సానుకూల వాతావరణం వల్లే తమ వ్యాపారం వేగంగా అభివృద్ధి చెందిందని వారు తెలిపినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. గత కొన్నేండ్ల నుంచి కరెంట్ కోతలు లేవు. కరెంట్ కోతలుంటే పరిశ్రమలు సరిగా నడవవు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కరెంట్ కోతలను అధిగమించాం. పరిశ్రమలకే కాకుండా అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.

(మిగతా 2లో..)

## లౌకికవాద విఘాతశక్తులపట్ల...
# కఠినంగా వ్యవహరిస్తాం: కేసీఆర్

హైదరాబాద్ :ఎన్ని కష్టాలు ఎదురైనా రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడుకుంటామని, లౌకికవాద విఘాతశక్తులపట్ల కఠినంగా వ్యవహరిస్తామని సీఎం కేసీఆర్ స్పష్టంచేశారు. రంజాన్ (ఈద్ ఉల్- ఫితర్) సందర్భంగా సీఎం కేసీఆర్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ -ఉల్- ఫితర్ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను



పెంపొందిస్తుందని పేర్కొన్నారు.మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని సీఎం కేసీఆర్ తెలిపారు. గంగా జమునా తహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని, లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని స్పష్టంచేశారు. వారి సంక్షేమానికి ప్రతి ఏటా భారీగా నిధులు కేటాయించి, ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా ముస్లిం పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు పెండ్లి ఖర్చుల కోసం రూ. లక్షా 116 సాయం అందిస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. మైనార్టీ యువతకు ప్రత్యేక శిక్షణనిచ్చి, రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ స్వాధీనం

హైదరాబాద్ :శంషాబాద్ ఎయిర్ పోర్టులో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. డీఆర్ఐ అధికారులు ఇద్దరు ప్రయాణికుల నుంచి 8కిలోల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. సౌతాఫ్రికా నుంచి హైదరాబాద్‌కు బిజినెస్ వీసాపై వచ్చిన వ్యక్తి నుంచి 4 కిలోల కొకైన్ సీజ్ చేశారు. మరోవైపు అంగోలా నుంచి హైదరాబాద్ వచ్చిన మహిళ నుంచి మరో 4 కిలోల కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ ప్రకటించింది. నిందితులిద్దరూ సూట్ కేసులో డ్రగ్స్‌ను ప్యాక్ చేసి (మిగతా 2లో..)

# బెర్లిన్ లో మోడీకి గ్రాండ్ వెల్‌కమ్



బెర్లిన్ : మూడు రోజుల విదేశీ పర్యటనల భాగంగా జర్మనీలో పర్యటిస్తున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఇవాళ ఉదయం న్యూఢిల్లీ నుంచి జర్మనీకి బయల్దేరారు. బెర్లిన్ చేరుకున్న మోడీకి ప్రవాస భారతీయుల నుంచి ఘన స్వాగతం లభించింది. బెర్లిన్ లో జర్మనీ ఛాన్స్ లర్ ఒలాఫ్ స్కోల్జ్ తో కలిసి 6వ ఇండియా జర్మనీ ఇంట ర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ లో పాల్గొననున్నారు. రేపు ఉన్నతస్థాయి చర్చలు జరిపేందుకు డెన్మార్క్ వెళ్లనున్నారు. మూడు రోజుల్లో 25 కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారని, ఏడు దేశాలకు చెందిన 8 మంది ప్రపంచ స్థాయి నేతలతో చర్చలు జరుపుతారు. 50 గ్లోబల్ బిజినెస్ లీడర్లతో ఇంటరాక్ట్ కానున్నారు. వేలాది మంది ప్రవాస భారతీయులతోనూ మోడీ మాట్లాడనున్నారు.

## రాహుల్ పర్యటనపై నిర్ణయాన్ని వీసీకి వదిలేసిన హైకోర్టు



హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటనపై నిర్ణయాన్ని హైకోర్టు వీసీకి వదిలేసింది. విద్యార్థులతో ముఖాముఖి కోసం పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించాలని ఆదేశించింది. పిటిషనర్ల అభ్యర్థనను వీసీ పరిగణలోకి తీసుకుంటారని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఓయూలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటకు (మిగతా 2లో..)

# సమసిన వస్త్ర పరిశ్రమ సంక్షోభం..
## రేపటి నుంచి యథావిధిగా వస్త్రోత్పత్తి



హైదరాబాద్ : కేంద్రం పెంచిన పన్నులు, జీఎస్టీ వంటి అంశాలతో విపరీతమైన భారం పెరిగిందని అందుకే ఇక వస్త్ర పరిశ్రమను రన్ చేయలేమని మే1వ తేదీ నుంచి సిరిసిల్ల టెక్స్‌టైల్ పరిశ్రమకు తాళాలు వేశారు. ఈ సంక్షోభం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతోనే అన్న విషయం వ్యాపారులు తేల్చి చెబుతున్నారు. అయితే.. టెక్స్‌టైల్ పార్కులో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించారు మంత్రి కేటీఆర్. సోమవారం మంత్రి వీ ఎన్ శ్రీనివాస్ సిరిసిల్లకు చేరుకొని పరిశ్రమ మూసివేతకు దారితీసిన పరిస్థితులపై చేనేత జౌళిశాఖ అధికారులు అశోక్‌రావు, సాగర్ , సెస్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ , టెక్స్టైల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నల అనీల్ , ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్ తో చర్చలు జరిపారు. అధికారులతో జరిపిన చర్చలు విజయవంతం కావడంతో మంగళవారం నుంచి టెక్స్‌టైల్ పార్కులో వస్త్రోత్పత్తిని తిరిగి ప్రారంభించాలని యజమానులు నిర్ణయించారు. మంత్రి కేటీఆర్ చొరవతో రెండు రోజుల్లోనే సమస్యకు పరిష్కారం లభించింది. రాష్ట్రం అన్నింటిలో సానుకూలంగా స్పందిస్తున్నా కేంద్రం కనికరించకపోవడంతో యూనిట్ల నిర్వహణ భారంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం ప్రకారం 2015 జనవరి నుంచి 2020 డిసెంబర్ వరకు రూ .14.66 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించాల్సి ఉండగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినా బకాయిలకు మాత్రం మోక్షం లభించకపోవడం.. మరోవైపు తమిళనాడులో మరమగ్గాల పరిశ్రమకు 500యూనిట్ల వరకు ఉచితంగానే విద్యుత్ అందిస్తుండగా.. మహారాష్ట్రలో యూనిట్‌కు రూ. 3.50ఉంది సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్ లో మాత్రం విద్యుత్ యూనిట్ ధర దాదాపు రూ.7.50 వరకు ఉంది. దీనికి తోడు ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడంతో పరిశ్రమలు నడిపే పరిస్థితులు లేవని పార్క్ ను నిరవధికంగా బంద్ చేశారు. విద్యుత్ సబ్సిడి చిన్న సమస్య కాగా కేంద్ర ప్రభుత్వం పరిశ్రమపై పన్ను మీద పన్ను వేస్తున్నది. గతంలో జీఎస్టీ పరిధిలోకి తేవద్దని ఎంత మొత్తుకున్నా వినకుండా అట్లాగే చేర్చింది. నూలుపై 5 శాతం , రంగులు, రసాయనాల పై 18 శాతం, తయారైన వస్త్రాలపైనా 5 శాతం పన్ను విధించింది. అసలే కుంటుతూ గెంటుతూ నడుస్తున్న టెక్స్‌టైల్ రంగంపై కేంద్రం విధించిన పన్నులు భారంగా మారగా, తాజాగా అదనంగా 7 శాతం(మిగతా 2లో..)


# వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

- ఆయిల్ ఫాం తోటల పెంపకం రైతులకు లాభదాయకం
- వ్యవసాయ, అర్టీకల్చర్ అధికారులు
- సమన్వయంతో రైతులకు సూచనలు ఇవ్వాలి
- వ్యవసాయ శాఖ మంత్రి ఎస్. నిరంజన్ రెడ్డి
- వచ్చే నాలుగేళ్లలో పత్తి పంటకు డిమాండ్ ఉంది
- దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి





మంచిర్యాల బ్యూరో, మార్చి02, ప్రజాపాలన :రాష్ట్రంలో వరి పండించే రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ మంత్రిఎస్. నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం క్యాతనపల్లి పరిధిలోని ఎం.ఎన్.ఆర్. గార్డెన్స్లో ఏర్పాటు చేసిన వానాకాలం అవగాహన సదస్సు కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతికత, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు భారతి హోళ్ళికేరి, రాహుల్‌రాజ్, రాష్ట్ర, ఉద్యానవన శాఖ సంచాలకులు వెంకట్రామిరెడ్డి, (మిగతా 2లో..)



# వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్లు నల్లాల భాగ్యలక్ష్మీ, కోవలక్ష్మి, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్య, ఆత్రం సక్కుతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయం, హార్టికల్చర్ అధికారులు క్రింది స్థాయి నాయకులను సమన్వయం చేసుకొని సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. తప్పనిసరి గా భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. సాగు పద్ధతులపై, విత్తన శుద్ధి, విత్తన ఎంపిక నుండి మొదలుకొని పంట చేతికంది విక్రయాలు జరిపే వరకు రైతులతో కలిసి అధికారులు పనిచేయాలని సూచించారు. ఆయిల్పామ్ పంటలో టన్నుకు 24 వేల రూపాయల లాభం ఉందని, ఎకరాకు 12 లేదా 13 టన్నుల దిగుబడి వస్తుందని, ఆ దిశగా రైతులు దృష్టి సారించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ రంగంలో అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, పంట సాగులో విత్తన ఎంపికలో వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉందని, ఈ మధ్యం కాలంలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో నకిలీ విత్తనాల నిరోధం పై సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

**రైతులు పంట మార్పిడి పద్ధతి పై దృష్టి సారించాలి**

రైతులు పంట మార్పిడి పద్ధతి పై దృష్టి సారించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పత్తి పంట సాగుకు అనుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో పత్తి పంట కుమంచి డిమాండ్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలోనే వ్యవసాయ రంగంలో తెలంగాణ అగ్రగామిగా ఉంది అని పేర్కొన్న మంత్రి పంటమార్పిడి పద్ధతుల ద్వారా అప్పులు లేని రైతులుగా ధనవంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ సభ్యులు, వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాకారుల చేనేత ప్రదర్శనలు






బోనకల్, వేం02 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, దళిత బంధు, కోవిడ్ 9 వ్యాక్సిన్, మరుగుదొడ్ల నిర్మాణం,అంగన్వాడీ కేంద్రంలో స్త్రీలకు అందించే పౌష్టికాహారం, టీ కాలు, మన ఊరు మన బడి, పల్లె ప్రగతి పట్టణ ప్రగతి హరితహారం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, సమాచార మరియు పౌసరఫరాలశాఖ ఆదేశాలతో సోమవారం బోనకల్ మండల కేంద్రంలో ఖమ్మం బస్టాండ్ సెంటర్ ప్రధాన రహదారి పై కళాకారులచే వివిధ కళారుపాలు, వీధి నాటకాలు, సంక్షేమ పాటలు, మిమిక్రీ, మ్యూజికలతో,అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా సైదానాయక్, తెలంగాణా సాంస్కృతిక రథసారథి చాపలమడుగు కోటేశ్వరరావు, బి రవి, బి రమణ, జ్యోతి, రవిబాబు, గురవయ్య, కృపనందం, వెంకటరత్నం, భద్రయ్య , అర్జునరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య కోసం మన ఊరు - మన బడి

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

(మంచిర్యాల బ్యూరో- ప్రజాపాలన)



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించి విద్యార్థినీ, విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించే దిశగా ప్రభుత్వం మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం రోజున హైదరాబాద్ నుండి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, విద్యా శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సంచాలకులు దేవసేనలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తును బంగారుమయం చేసేందుకు నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల 123 ప్రభుత్వ పాఠశాలల్లో 3 వేల 497 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. 12 రకాల మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నామని, 30 లక్షల రూపాయల లోపు పనులను పాఠశాల నిర్వహణ కమిటీలకు అప్పగించామని, 30 లక్షల రూపాయలకు పైబడి పనులను టెండర్ల ద్వారా పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మాట్లాడుతూ మన ఊరు - మన బడి కార్యక్రమానికి నిధుల కొరత లేదని, ఇప్పటికే అన్ని జిల్లాలకు అడ్వాన్స్ గా నిధులు విడుదల చేయడం జరిగిందని, విద్యా యజ్ఞంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మంజూరు చేసిన పనులన్నింటినీ సీనియర్ అధికారులతో తనిఖీ చేయించాలని, పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు ఫొటోలను చిత్రీకరించి అప్లోడ్ చేయాలని, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి పనులను నాణ్యతతో, త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 30 లక్షల రూపాయలలోపు పనులన్నింటికీ మే 10వ తేదీ లోపు పరిపాలన సంబంధిత అనుమతులు మంజూరు చేసి 15వ తేదీ నాటికి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ.ఈ. ప్రకాష్ జాదవ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న జిల్లాలో జిల్లాస్థాయి అట్లాంటిక్ సెలక్షన్స్

ఆసిఫాబాద్ జిల్లా మే 02 (ప్రజాపాలన, ప్రతినిధి) :ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మైదానంలో అండర్ /20 బాల బాలికలకు జూనియర్ మెన్ మరియు జూనియర్ ఉమెన్ లకు అట్లాంటిక్ లో జిల్లా స్థాయి సెలక్షన్ నిర్వహించబడుతాని జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నల్ల శంకర్, విజయ్ కుమార్, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి అట్లాంటిక్ మే 14,15,తేదీలలో గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ అట్లాంటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడతానీ తెలిపారు. రాష్ట్ర స్థాయి కి పెర్ఫార్మెన్స్ కు దగ్గర ఉన్న వారే అర్హులు అన్నారు వయసు అండర్ 20 జూనియర్ మెన్ మరియు జూనియర్ ఉమెన్ 2003,04,05,ఏరియా 2006 సంవత్సరం లోపు జన్మించి ఉండాలన్నారు క్రీడలు 100 మీటర్ల పరుగు 11 సెకన్లు, 200 మీటర్ల పరుగు 21 సెకండ్లు, 400 మీటర్ల పరుగు 54 సెకండ్లు, 800 మీటర్ల పరుగు 2 నిమిషాలు10 సెకండ్లు, 1500 మీటర్ల పరుగు 4 నిమిషాల 30 సెకండ్లు, లాంగ్ జంప్ 6. 50 మీటర్లు, షాట్ పుట్ 6.0 కేజీ 12 మీటర్లు, డిస్కస్ త్రో 1.75 కేజీ 35 మీటర్ల, పెర్ఫార్మెన్స్ అని జిల్లా అట్లాంటిక్ సంఘం సంయుక్తంగా తెలిపారు

## కఠినంగా వ్యవహరిస్తాం: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీ విద్యార్థులకు గురుకులాల ద్వారా అంతర్జాతీయస్థాయి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఓవర్సీస్ స్కాలర్షిప్స్ ద్వారా ముస్లిం విద్యార్థుల విదేశీ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తున్నదనీ పేర్కొన్నారు.

## శంషాబాద్ ఎయిర్పోర్టులో భారీగా డ్రగ్స్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురాగా.. అధికారులు పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ మార్కెట్?లో రూ.80 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన మేయర్ సునిల్ రావు



కరీంనగర్, మే 2ప్రజాపాలన :కరీంనగర్ లోని 3 వ డివిజన్ కిసాన్ నగర్ లో సుడా చైర్మన్ జీ.వి రామకృష్ణ రావు తో కలిసి మేయర్ సునిల్ రావు చలివేంద్రంను ప్రారంభించారు. డివిజన్ కార్పోరేటర్ కంసాల శ్రీనివాసే యువ సేనా ఆద్వర్యంలో ఏర్పాటు చెసిన చలివేంద్రంను వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహం తీర్చేందుకు ప్రారంభం చేసి... యువ సేనా పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం డివిజన్ లోని కిసానగర్ కు చెందిన వ్యక్తి ఉప్పులేటి సతీష్ స్మారకార్థం చౌరస్తాకు నామకరణం చేసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హారిశంకర్, కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహ బాధితులకో ప్లాట్ కేటాయించాలి




కరీంనగర్,మే 2 ప్రజాపాలన :రాజీవ్ స్వగృహాలో భూములు కోల్పోయిన వారికి ఎకరానికి ఒక్కో ఫ్లాట్ చొప్పున నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. వినతిపత్రం అందజేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి పోనగంటి కేదారి ఈ సందర్భంగా మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం లోని రామకృష్ణ కాలనీ గ్రామ పరిధిలో గల 556 సర్వే నెంబర్ ఇంకా కొన్ని సర్వే నెంబర్లు ఆనుకొని 87 ఎకరాల రాజీవ్ స్వగృహ స్థలంలో గతంలో భూములు కోల్పోయిన వారు ఉన్నారు ఆనాడు రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో భూములు తీసుకొని వారికి తగిన నష్టపరిహారం ఇవ్వలేదు అప్పుడు ఉన్నటువంటి అధికారులు ప్రభుత్వ పెద్దలు ఏదైనా ప్రభుత్వ సంస్థ ఏర్పాటు చేస్తే అందులో ఉద్యోగాలు కల్పిస్తాం అని మాట ఇవ్వడం జరిగింది కానీ ఇప్పుడు దాని ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం జరుగుతుంది అందుగురించి అప్పటి బాధితులు అందరూ మాకు ఒక్కో ప్లాటు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు కావున అధికారులు ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి అప్పుడు భూములు కోల్పోయిన అటువంటి దళితులు అందరికీ ఒక్కో ఎకరానికి ఫ్లాట్ చొప్పున వారికి కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాంతల తిరుపతిరెడ్డి మరియు బాధితులు గంధం రాజు గంధం సాగర్ గంధం పోచమ్మ భూతం నరసయ్య బాధితులు పాల్గొన్నారు.

## రాహుల్ పర్యటనపై నిర్ణయాన్ని వీసీకి వదిలేసిన హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించేలా ఆదేశించాలంటూ పిటిషనర్లు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టగా.. ప్రభుత్వం, ఉస్మానియా యూనివర్సిటీ న్యాయవాదులెవరూ కోర్టుకు హాజరుకాలేదు. ఈ క్రమంలో నిర్ణయాన్ని ఓయూ వైస్ ఛాన్సలర్ కు వదిలేసిన న్యాయస్థానం పిటిషన్ పై విచారణను ముగించింది. ఇదిలా ఉంటే హైకోర్టు ఆదేశాలకు ముందే ఓయూ వీసీ రాహుల్ గాంధీ పర్యటనకు అనుమతించేందుకు నిరాకరించారు. పలు కారణాల దృష్ట్యా మీటింగ్?కు అనుమతించలేమని స్పష్టం చేశారు.

# మేయర్ సునిల్ రావు అధ్యక్షతన ముగిసిన సాధారణ సర్వ సభ్య సమావేశం



కరీంనగర్ మే02 ప్రజాపాలన :డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలక వర్గ సభ్యులు సభ దృష్టికి తెచ్చిన అన్ని సమస్యలన్నిటిని పరిష్కరించే దిశగా నగరపాలక సమస్థ చర్యలు తీస్కుంటుందని మేయర్ సునిల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ లోని కలెక్టరెట్ ఆడిటోరియంలో నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం సాదాసీధాగా ముగిసింది. నగర మేయర్ సునిల్ రావు అధ్యక్షతన నగర అభివృద్ధికి సంబందించి రూపొందించిన 15 ఎజెండా అంశాల పై చర్చించి...పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశం ప్రారంభ అనంతరం జీరో అవర్ (ప్రశోత్తర సమయం) లో పాలకవర్గ సభ్యులు డివిజన్ల వారిగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సరఫరా సమస్యతో పాటు రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, మంచి నీటి పైపులైన్, వీది కుక్కల బెడద, వందుల బెడద మరియు కార్యాకలాపాలకు సంబందించిన నివాస అనుమతులు, ఇంటి నెంబర్ల సమస్యలు, మోటేషన్ తదితర అంశాలను సభ దృష్టికి తెచ్చారు. వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సభాముఖంగా అధ్యక్షులు మేయర్ సునిల్ రావుకు విన్నవించారు. పాలకవర్గ సభ్యులు తెలిపిన వివిద సమస్యల పై స్పందించిన మేయర్ సునిల్ రావు స్థానికంగా ఉన్న సంబందిత ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ... దేశంలోనే ప్రతి రోజు నిరంతరంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న ఏకైక నగరం... కరీంనగర్ నగరపాలక సంస్థ అని అన్నారు. గత సంవత్సరం నర కాలంగా నగర ప్రజలకు ప్రతి రోజు నిరంతరంగా సమయానికి అనుగుణంగా మంచి నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గత కొంత కాలంగా మంచి నీటి సరఫరా కొంత సాంకేతిక సమస్య తలెత్తిందని... ఆ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. వేసవి కాలం కావడంతో ప్రజలు ఎదుర్కుంటున్న నీటి సమస్య ను సర్వ సభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు సభ దృష్టికి తెచ్చారన్నారు. ప్రధానంగా నీటి సమస్య పై సభలో సూదీర్ఘంగా చర్చించి... సమస్య పరిష్కారానికి అధికారులను ఆదేశించామని తెలిపారు. నగరంలోని మానేరు డ్యాంలో కొంత నీటి మట్టం తగ్గడంతో వాటర్ సప్లై ప్రెషర్ లో ఇబ్బందులు తలెత్తాయన్నారు. ప్రజల మంచి నీటి సమస్య దృష్ట్యా గౌరవ మంత్రి వర్యులు గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్.వి కర్ణన్ గారి ద్వారా మిడ్ మానేరు డ్యాం నుండి లోయర్ మానేరు డ్యాంకు నీటిని విడుదళ చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. మిడ్ మానేరు డ్యాం గేట్లకు సంబందించి చిన్న మరమ్మతు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నీరు విడుదళ చేయకపోవడంతో నీటి సరఫరాలో సమస్య తలెత్తిందన్నారు. మరో వారం రోజుల్లో నగర మంచి నీటి సమస్య పూర్తి స్థాయిలో పరిష్కరించబడుతుందని తెలిపారు. నగర వ్యాప్తంగా ప్రతి డివిజన్ కు కొంత సమయం అటు ఇటు అయినా ప్రతి రోజు ప్రజలకు నీరు అందిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండ మరికొన్ని డివిజన్లలో స్మార్ట్ సిటీ, నగరపాలక సంస్థ అభివృద్ధి పనుల నేపథ్యంలో మంచి నీటి పైపులైన్లు కొంత డ్యామేజ్ అవడంతో కూడ వాటర్ సమస్య పెరిగిందన్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో వాటర్ సమస్య పరిష్కారం అవుతుందని... ఆ దిశగా అధికారులను ఆదేశించామన్నారు. వేసవి కాలం మంచి నీరు ప్రజలకు ప్రధానం కాబట్టి నీటి సరఫరా విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేసినా... అలసత్వం ప్రదర్శించిన అధికారుల పై చర్యలు తీస్కుంటామని హెచ్చరించారు. డివిజన్లలో కార్పోరేటర్ల ద్వారా ప్రజల ద్వారా వచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ఎండా కాలం పూర్తయ్యే వరకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలన్నారు. అంతే కాకుండ త్వరలోనే వీలిన గ్రామాల డివిజన్లకు కూడ మంచి నీరు అందించే చర్యలు తీస్కుంటామన్నారు. తీగలగుట్ట పల్లి, సీతారాం పూర్, ఆరెపల్లి, రేకుర్తి ప్రాంతంలో నూతనంగా వేసిన పైపులైన్ పనులు కొంత పూర్తయ్యాయని...పనులు పూర్తి చేసిన కాలనీలకు ఈ ఎండకాలంలోనే నీరు అందిస్తామన్నారు. పనుల కారణంతో పైపు లైన్లు పగిలిన కాలనీలకు కొంత కాలం వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందిస్తామన్నారు. అంతే కాకుండ కార్పోరేటర్లు తెలిపిన వివిద సమస్యలను కూడ త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. అంతే కాకుండ అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి చేసి... పనులు ప్రారంభం చేయని కాంట్రాక్టర్ల డివిజన్ వారిగా లిస్టు తయారు చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభం చేయని కాంట్రాక్టర్ అభిప్రాయం సేకరించి... అవసరమైతే నోటీసులు జారీ చేసి రీ టెండర్ చేసి పనులు చేసే కాంట్రాక్టర్లకు అభివృద్ధి పనులు అప్పగిస్తామన్నారు. మంచి నీటి పైపు లైన్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు పనులు చేయకుంటే వారిని తొలగించి రీ టెండర్ చేసి మిగితా వారికి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. మంచి నీటి సరఫరా నగరపాలక సంస్థలో ప్రధాన అంశం కాబట్టి అలాంటి పైపులైన్ పనులు పెండింగ్ చేయకూడదని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్న ఎకైక కార్పోరేషన్ కరీంనగర్ కార్పోరేషన్ అని అన్నారు. సమావేశంలో పాలకవర్గ సభ్యులు తెలిపిన సమస్యల కు ఆక్షన్ టేక్ రీపోర్టు కూడ తయారు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్య పై అధికారులు నిర్లక్ష్యం చేస్తే వారి పై కఠిణ చర్యలు తీస్కుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యకు వెంట వెంటనే పరిష్కరించే చర్యలు తీస్కోవాలని అధికారులను ఆదేశించారు.

## రాబోయే పదేండ్లలో 16 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

**అన్ని రంగాల్లో బహుముఖ అభివృద్ధి..**

ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో టెన్త్, ఇంటర్మీడియట్, ఐటీఐ చదువుకున్న పిల్లలను ఉద్యోగులుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేటీఆర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ మరింత విస్తరిస్తే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఫ్యాబ్ సిటీలో 15 వేల మంది ప్రత్యక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. రాబోయే సంవత్సర కాలంలో 15 వేల సంఖ్య 40 వేలకు చేరుకోబోతుందన్నారు. శేరిలింగంపల్లిలో ఇటీవలే ప్రపంచంలోనే రెండో అతిపెద్దదైన గూగుల్ క్యాంపస్‌కు శంకుస్థాపన చేశామన్నారు. కొత్తూరులో లిక్విడ్ డిటర్జెంట్ యూనిట్‌ను ప్రారంభించామన్నారు. ఈ రకంగా తెలంగాణలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాలతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు అన్ని రంగాల్లో బహుముఖంగా దూసుకుపోతున్నామని చెప్పారు. రాబోయే 10 సంవత్సరాల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో దాదాపు రెండున్నర లక్షల కోట్లు ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా ఎదగాలని, 16 లక్షల కొత్త ఉద్యోగావకాశాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. వ్యాపారానికి తెలంగాణలో సానుకూల వాతావరణం ఉంది. స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకుడు తెలంగాణలో ఉన్నారు. హైదరాబాద్ చుట్టూ మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాలకు మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌ను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేటీఆర్ తెలిపారు.

## సమసిన వస్త్ర పరిశ్రమ సంక్షోభం..

(మొదటి పేజీ తరువాయి)

పెంచి 12 శాతానికి చేసింది. పెంచిన జీఎస్టీ వల్ల మీటరు బట్టకు రూ.4 నుంచి రూ.5 వరకు పెరిగింది. విధించిన 12 శాతం పన్నుతో కేంద్ర సర్కారుకు రూ.కోట్లల్లో ఆదాయం సమకూరనుండగా భారం వస్త్ర పరిశ్రమపై పడింది. చర్చల అనంతరం మంత్రి కేటీఆర్ ఒప్పందం ప్రకారం 2015 జనవరి నుంచి 2020 డిసెంబర్ వరకు రూ.14.66 కోట్ల రూపాయల విద్యుత్ సబ్సిడీ నిధులను విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో బంద్ విరమిస్తున్నట్లు సంఘం నాయకులు ప్రకటించారు. ప్రస్తుతం టెక్స్టైల్ పార్కులో 165 ఇండస్ట్రీయూనిట్లు , 27 కమర్షియల్ యూనిట్లు ఉన్నాయి. ఇందులో 115 యూనిట్లలో 1475 ఆధునిక రాపియర్ మరమగ్గాలపై ఉత్పత్తి జరుగినా పూర్తిస్థాయిలో పరిశ్రమలు కూడా నడవని పరిస్థితి నెలకొనడంతో కేటీఆర్ ఈ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రక్త మైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



వేడివల్లి, ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్లోని రామ్ శంకర్ నగర్లో నెలకొన్న శ్రీశ్రీశ్రీ రక్త మైసమ్మ ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతీ సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,మాజీ వైస్ చైర్మన్ కంది ఆగిరెడ్డి ,రాము ,గోవర్ధన్ రెడ్డి , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి ,గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్ సర్వ బాబు యాదవ్, కృష్ణారెడ్డి,నంది కంటి శివ ,సురంశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు చీరలు పంపిణీ చేసిన వెంకటేశ్వర్లు దంపతులు..



తల్లాడ, మే 2 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో రంజాన్ పర్వదినం సందర్భంగా నిరుపేద ముస్లింలకు గ్రామానికి చెందిన రాయల వెంకటేశ్వర్లు, రామకృష్ణవేణి దంపతులు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. సుమారు 15వేలు విలువచేసే చీరలను వారి తల్లిదండ్రులు రాయల నరసింహారావు, భద్రమ్మ జ్ఞాపకార్థం పేదలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిరుపేదలకు సేవలు అందించాలనే లక్ష్యంతో వీటిని పంపిణీ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో గ్రామంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. వీటిని పంపిణీ చేసిన వెంకటేశ్వర్లు దంపతులకు ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ జాన్ బీ, షేక్. షమీ, హిమామ్ బీ, సొంధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ ను కలిసిన ఎంబీ కృష్ణయాదవ్ తనయుడు



మేడిపల్లి, ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ఐటీ %ఽ% మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణయాదవ్ తనయుడు బాల సుబ్రహ్మణ్యం తేజా యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎం.బి బాలసుబ్రహ్మణ్యం తేజ యాదవ్ ను శాలువతో సత్కరించారు. ఎమ్ బి. బాలసుబ్రమణ్యం తేజ యాదవ్,మే 6 వ తేదీన నాడు ఉన్నత విద్యా ఎంబీఏ చదవడానికి కెనడా దేశానికి వెళ్తున్న సందర్భంగా మంత్రిని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ మంచిగా చదువుకొని రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని చెప్పి అలాగే తెలంగాణ యువత ప్రపంచ యువతకు పోటీగా ఉన్నత స్థాయిలో ఉండాలని అలాగే ఏ ఏ రంగంలో అయితే నిష్ణాతులు ఉన్నారు ఆ రంగం వైపు వచ్చి తెలంగాణలో పెట్టుబడులు కావచ్చు ఇండస్ట్రీ డెవలప్మెంట్ కి తమ వంతు పాత్ర పోషించాలని బాలసుబ్రహ్మణ్యం తేజకు సూచించారు. ఓ శక్తిగా ఎదగాలని మంత్రి కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, ఎన్ఆర్ఐ రిత్విక్. కాజా,నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా సంఘాల నాయకులు



బోనకల్, మే 2 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామ పంచాయితీ ఒకటవ వార్డు మెంబర్ లావూరి వెంకటేశ్వర్లు కుమార్తె నిశ్చయ తాంబూలాల కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతులు, రైతు సంఘ%శీ% మండల కమిటీ సభ్యులు జోనిబోయిన గురవయ్య,గండు సైదులు, యర్రగాని నాగరాజు,దొండపాటి సత్యనారాయణ,టీఎస్ యుటిఎఫ్,మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, ఆర్ఎంపీ అసోసియేషన్ మండల ఉపాధ్య క్షులు కొంగర గోపి,బుక్యా కృష్ణ,షేక్ నన్నేసా,షేక్ నాగుల్ మీరా, పఠాన్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎం హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో నిత్యావసరల పంపిణీ

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్**



ఆసిఫాబాద్ జిల్లా మే 02 (ప్రజాపాలన, ప్రతినిధి) : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ ఎంఎం హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని 40 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్, మైనార్టీ నాయకులు అబ్దుల్లా, సాజిద్, షబ్బీర్, ఎండి హమ్మద్, శంషాద్, హుస్సేన్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి మొబైల్ లో రైళ్ల జనరల్ టికెట్ యాప్




మంచిర్యాల బ్యూరో, మార్చి02, ప్రజాపాలన :మంచిర్యాల రైల్వే స్టేషన్ లో రైల్వే కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో జనరల్ టికెట్ తీసుకునే యుటీఎస్ యాప్ పై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి ప్రయాణికుడు ప్లే స్టోర్ ద్వారా నుండి సులభంగా యాప్ డౌన్లోడ్ చేసుకుని ఫోన్ ద్వారా పేపర్ లెస్ టికెట్ ని యూపిఐ, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్, పేమెంట్స్ బ్యాంక్ ద్వారా దేశంలో ఎక్కడికైనా జనరల్ టికెట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యూటిఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకున్న తర్వాత ముందుగా మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది తరువాత ఓటిపి వస్తుంది అనంతరం ఓటీపీ ఎంటర్ చేసి మనకు నచ్చిన నాలుగు నెంబర్ల పిన్ నంబర్ సెట్ చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. యూటీఎస్ యాప్ లో లాగిన్ అయిన తరువాత మీరు ఎక్కుతున్న స్టేషన్ పేరు, దిగుతున్న స్టేషన్ పేరు డిస్ప్లే అవుతుంది ఈ రెండు సెలెక్ట్ చేసుకుని సులభంగా పేపర్ లెస్ టికెట్ పొందవచ్చని పేర్కొన్నారు. ప్రయాణించే రోజు మాత్రమే టికెట్ బుక్ చేసుకోవాలని, టికెట్ బుక్ చేసుకున్న ఒక గంటలోపు రైలు ఎక్కాలని, రైల్వే స్టేషన్ నుండి 5 కిలోమీటర్ల దూరం లోపు టికెట్ బుక్ అవుతుందని, మొబైల్ లో తప్పనిసరిగా జీపీఎస్ ఆన్ లో ఉంచాలని, రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు టికెట్ బుక్ కాదని తెలిపారు. యూటిఎస్ యాప్ ద్వారా పేపర్ లెస్ టికెట్ పొందే ముందు ఈ నిబంధనలు పాటిస్తే లైన్లో నిలబడే భారం తగ్గుతుందని ప్రతి ఒక్క ప్రయాణికుడు ఈ యాప్ ని సద్వినియోగం చేసుకోవాలని రైల్వే కమర్షియల్ అధికారులు సూచించారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ఉపాధి హామీ కూలీలకు నష్టం

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు**



బెల్లంపల్లి మే 2 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో అధికారుల నిర్లక్ష్యంతో ఉపాధి హామీ కూలీలు నష్టపోతున్నారని, వెంటనే వారిని ఆదుకోవాలని తాండూరు మండల బిజెపి నాయకులు, సోమవారం నాడు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో నిర్వహించిన, ప్రజావాణిలో ప్రత్యేక అధికారి గజానన్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు రామగోని మహీధర్ గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 100(వంద) రోజుల పని కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా 4 వేల కోట్లు తెలంగాణకు కేటాయిస్తుండగా, అధికారుల అలసత్వంతో లక్ష్యం నీరుగారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం ఎవరైనా కూలీ, పని అడిగిన 14 రోజుల్లోగా పని కల్పించాలని, లేనిపక్షంలో నిరుద్యోగ భృతి చెల్లించాలని, పని ప్రదేశాల్లో ఎండ నుంచి రక్షణకు గ్రీన్ టేంట్ ఏర్పాటుచేసి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని. కానీ అధికారుల నిర్లక్ష్యంతో ఇవేమి అమలు కావడం లేదని అన్నారు, అధికారులు సమయ పాలన పాటించకుండా, ఇష్టం వచ్చినప్పుడు ఆఫీసుకు వచ్చి వెళ్తున్నారని, అధికారులు తీరుపై మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, మండల ఈజీఎస్ అధికారులు తీరు మార్చుకోవాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు, పట్టెం విష్ణుకళ్యాణ్,దూడపాక భరత్,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పుట్ట కుమార్, ఆనంద్, శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎముర్ల ప్రదీప్, రాజయ్య, బానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన నాయకుడు కొంగర అప్పయ్య



బోనకల్ మే2 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసిన కొంగర స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామం లో మాజీ సర్పంచ్ సిపిఐ సీనియర్ నాయకులు కొంగర అప్పయ్య 23 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధులు పారుపల్లి రాఘవయ్య జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన అమరవీరుల స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ప్రస్తుత యువత మీద ఉందన్నారు. ఆ కాలం నాటి నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారని, అందుకే ప్రజలు చిరస్థాయి లో వారిని గుర్తుంచుకున్నారు అని ఆయన కొనియాడారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి 30 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా సర్పంచి గా పనిచేసిన కొంగర అప్పయ్య గ్రామాన్ని పునర్నిర్మాణం చేశారన్నారు. గ్రామంలోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఆయన హయాంలో జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బ్రాహ్మణ పల్లి గ్రామ ప్లానింగ్ కూడా కొంగర అప్పయ్య దగ్గరుండి చేశారని ఆయన తెలియజెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడిన కొంగర పైన జీవితం ప్రస్తుత యువత అనుసరణీయమన్నారు. కొంగర అప్పయ్య దాదాపు 30 సంవత్సరాల పాటు బ్రాహ్మణ పల్లి గ్రామ సర్పంచిగా పనిచేసి బ్రాహ్మణపల్లె గ్రామ అభివృద్ధి లో తనదైన ముద్ర వేశారన్నారు. 1969 వ సంవత్సరంలో వచ్చిన దివిసీమ తుఫానుకు బ్రాహ్మణపల్లి గ్రామం మొత్తం వరద తాకిడికి కొట్టుకుపోయిందని,ఆ తర్వాత నూతన గ్రామాన్ని నిర్మించటానికి ప్రజలందరినీ ఏకం చేసి ఎటువంటి అరమరికలు లేకుండా అందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయించి, ఇల్లు కట్టించడంలో అప్పయ్య చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా సమితి సభ్యులు కొంగర రామరావు, మండల పారుపల్లి నరసింహ రావు, ఏలూరి రమేష్, వంగల నరసింహరావు, కొంగర కృష్ణయ్య, సిపిఐ బ్రహ్మణపల్లి శాఖ కార్యదర్శి మడుపల్లి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పారుపల్లి కరుణ,సిపిఎం మండల నాయకలు పారుపల్లి చందు, గ్రామ పెద్దలు పాటిబండ్ల సుబ్బారావు, కొంగర అప్పయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పామ్ అయిల్ మొక్కలను నాటిన మంత్రులు



జన్నారం రూరల్, మే 02, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెం గ్రామంలో మెుట్టమొదటి సారిగా మూడు ఎకరాలలో రైతులు సాగు చేస్తున్న పామ్ అయిల్ మెుక్కలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఇంద్రకరన్ రెడ్డిలు నాటారు, అంతకు ముందు టిజీ పల్లె గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పోన్కల్ అదర్యంలో ఎర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాన్ని మంత్రులిద్దరు ప్రారంభించారు, ఈ కార్యాక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్, ఎంపిపి మాదడి సరోజన, మండల ప్రజిడెంట్ రాజారాం రెడ్డి, ప్రదాన కార్యదర్శి గోట్ల రాజేష్ యాదవ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పోన్కల్ చైర్మన్ శీలం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చన్న, వైస్ చైర్మన్ భరత్ కుమార్, కో-అప్షన్ సభ్యులు మున్వార్ అలీఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ డ్రైవ్ పై షాపులు అకస్మిక తనిఖీ




జన్నారం రూరల్, మే 02, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల పోన్కల్ గ్రామ పంచాయతీ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పై అకస్మాక తనిఖీ చేసి షాపులను ఇన్ స్టాంటియేషన్ చేసినందుకు జరిమానాలు విధించడం జరిగిందని డిపిఓ నారాయణ రావ్, డిఎల్ పిఓ ప్రభాకర్ రావు అన్నారు, ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ పోన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలో శానిటేషన్ డ్రైవ్ అకస్మాక తనిఖీ చేసి మెుత్తం తొమ్మిది వేల 9000/- రూపాయలు వసూలు చేశారని అన్నారు, ఈ కార్యాక్రమంలో డిపిఓ, నారాయణ రావు, డిఎల్ పిఓ, ప్రభాకర్ రావు, మండల పంచాయతీ అధికారి రమేష్, తదితరులు వున్నారు.

## దివ్య ఖురాన్ ప్రపంచ మానవాళికి రాజమార్గం చూపే గ్రంథం: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు





బోనకల్ ,మే2 ప్రజాపాలన ప్రతినిధి: ఇఫ్తార్ విందులు అన్ని వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తాయని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ముష్టికుంట్ల మసీద్ నందు ముస్లిం సోదరులు మత పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా లింగాల కమల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు పెద్దపీట వేస్తూ అధికారికంగా పండుగలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులు అందరి మధ్య ఐక్యతను పెంచుతాయని తెలిపారు. మత సామరస్యానికి వేదికలగా ఉంటున్నాయని అన్నారు. పవిత్ర రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఉపవాసాలను నియమాలతో చేసి అల్లాహ్ ను ఆరాధిస్తూ పుణ్యఫలాలు పొందుతారన్నారు. కఠినమైన ఉపవాస దీక్షలు క్రమశిక్షణను నేర్పుతాయని తెలిపారు. అలానే దివ్య ఖురాన్ ప్రపంచ మానవాళికి రుజుమార్గం చూపే గ్రంధం అని పేర్కొన్నారు. అల్లా ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 03, మే 2022


## ప్రకృతిపై ప్రభుత్వానికి పట్టింపు లేదా?

హైదరాబాద్ జీవనంలో అతి ముఖ్యమైన నీటి వనరుల నిర్వహణలో ఆధునిక ప్రభుత్వాలు తలా తోక లేని విధానాలతో భవిష్యత్తుని అగమ్య గోచరం చేస్తున్నాయి. ప్రజల దాహార్తిని తీర్చే జంట జలాశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఇప్పుడు హుస్సేన్ సాగర్ దుఃస్థితి దిశగా పయనిస్తు న్నాయి. ప్రకృతితో కూడిన ప్రజా సంక్షేమ పాలన చేయకుండా ప్రకృతి వనరులను కైంకర్యం చేసుకుని, వ్యక్తిగత సంపద సృష్టించుకుంటున్నారు. జీవో 111 రద్దు చెరువులే అస్తిత్వంగా కలిగిన తెలంగాణా సంస్కృతి మీద దాడి. గొలుసు కట్టు చెరువుల ద్వారా తక్కువ ఖర్చుతో దాహార్తిని తీర్చే అవకాశం ఉండగా, ఈ వ్యవస్థను నాశనం చేస్తూ, గోదావరి నుంచి నీళ్ళు తెస్తున్నాం అనే కలను ప్రజల మీద రుద్దే ప్రయత్నం చేస్తున్నది. 1985కి పూర్వం చెరువులు, కుంటలు నగర నివాసితుల నీటి అవసరాలను తీర్చేవి. 400 యేండ్ల క్రితం తవ్విన హుస్సేనసాగర్ చెరువు ఒక 30 ఏళ్ళ కాలంలో క్రమంగా విషపూరితం అయిపోయింది. 1990 తరువాత అసలు ఆ నీటిని ఉపయోగించే పరిస్థితి లేకుండా పోయింది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడక ముందూ, తరువాతా కూడా ప్రభుత్వాలు ఈ చెరువు పరిస్థి తిని మెరుగుపరచడంలో విఫలం అయ్యాయి. తాగు నీటికి కాకున్నా ఇతర అవసరాలకు వినియోగించే స్థాయికి కూడా తీసుకురాలేక పోవడం సాంకేతిక పరిమితులతో పాటు పరిపాలనా లోపం స్పష్టంగా కనపడుతున్నది. నగరం నడి బొడ్డున కాలుష్య జలాలతో నిండి ఉన్న చెరువుతో జీవించక తప్పని దుస్థితి తెలంగాణా ప్రజలకు వచ్చింది. ప్రకృతి వనరుల నాశనం వల్ల విపరీతంగా నష్టపోయేది సామాన్య ప్రజలే. 1908లో మూసి నదికి వరదలు వచ్చి హైదరాబాద్ అతలా కుతలం అయ్యింది. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగింది. వరదలను నివారించటానికి అప్పటి నిజాం ప్రభుత్వం మూసీ నది ఏర్పడక ముందు ఉన్న రెండు పాయల మీద రెండు చెరువులను నిర్మించింది. మూసీ నది మీద నిర్మించిన ఉస్మాన్ సాగర్ చెరువు 1920లో పూర్తయింది. ఇది తరువాత గండిపేట్‌గా ప్రసిద్ధి చెందింది. పైన అనంతగిరి గుట్టల నుంచి జాలువారే ఈ నీళ్ళు గండిపేట్ నీళ్ళుగా ప్రాచుర్యం పొందాయి. ఇవి రుచిగా ఉంటాయి. ఆరోగ్యానికి మంచివి అని నానుడి ఏర్పడింది. ప్రత్యేకంగా, తమ ప్రాంతంలో కలుషిత నీటితో సతమతమయ్యే ఆంధ్ర ప్రాంత ప్రజలు ఈ నీటి ప్రాశస్త్యాన్ని గుర్తించారు. వలసలు ఈ ప్రాంతానికి ఆ కారణంగా కూడా జరిగి నాయి. ఈసా నది మీద కట్టిన హిమాయత్ సాగర్ చెరువు 1927లో పూర్తయింది. ఈ రెండు చెరువులు కట్టిన ప్రాథమిక ఉద్దేశం హైదరాబాద్ నగరాన్ని వరద నుంచి కాపాడటానికే. మంచి నీటిని అందించటం కూడా ఈ ప్రణాళికలో భాగమే. ఈ చెరువులు కలుషితం కాకుండా వీటి పరివాహక ప్రాంతంలో అప్పట్లోనే నిజాం ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించింది. వీటి పరివాహక ప్రాంతంలో ఉన్న ఊర్లకు ఇవి వర్తింప జేశారు. అయితే ఆ పరిమితుల మీదా, వాటి ప్రభావం మీదా పూర్తి స్థాయి సమాచారం ఎక్కడా చరిత్రలో కనపడదు. హుస్సేన్ సాగర్ కలుషితం అయిన నేపథ్యంలో, ఈ జంట జలాశయాలు కూడా కలుషితం కావద్దనే ఉద్దేశంతో 1989లో ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది (జీవో 50. జనవరి 28. 1989). ఈ ఉత్తర్వు, ఈ జంట జలాశయాల నీటి పరివాహక ప్రాంతం మొత్తాన్నీ పరిరక్షించాలని నిర్దేశించింది. ప్రస్తుతం, ఈ ఉత్తర్వు పూర్తి ప్రతి అందుబాటులో లేదు. కానీ, దాని ప్రస్తావన తదుపరి ఉత్తర్వులలో ఉంది. దీనిలో ఉన్న అంశాల మీద అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో 1993లో ఒక సాంకేతిక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన మొదటి నివేదిక ఆధారంగా 1994లో ఈ చెరువుల పరిరక్షణకూ, నీటి నాణ్యత రక్షణకూ ఇంకొక ఉత్తర్వు జారీ అయ్యింది (జీవో 192. మార్చ్ 31, 1994). ఈ కమిటీ ఇచ్చిన రెండవ నివేదిక ఆధారంగా 1996 మార్చ్ 8న ఇంకో కొత్త జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. అది 111 జీవోగా ప్రాచుర్యం పొందింది. ఈ ఉత్తర్వులో పరివాహక ప్రాంతంలో 10 కిలోమీటర్ల పరిధిలోని 84 గ్రామాలలో కొత్త నిర్మాణాల మీద పరిమితులు విధించారు. పరిశ్రమల ఏర్పాటుని పూర్తిగా నిషేధించారు. వాణిజ్య భవనాల నిర్మాణం వద్దన్నారు. ఇండ్ల నిర్మాణం మీద, కొత్త లేఅవుట్ల మీద ఆంక్షలు పెట్టారు. మంచి నీటి చెరువులకు చేటు తెచ్చే కాలుష్య కార్యకలాపాలు నిర్దేశించే విధంగా ఈ ఉత్తర్వులు రూపొందించారు. ఈ ఉత్తర్వు ఒక విధంగా 314 చదరపు కిలోమీటర్లకు మాస్టర్ ప్లాన్ వంటిది. కొంత జోన్ల గురించి ప్రస్తావన ఉన్నా, పూర్తిగా జోనల్ విధానం లేదు. గ్రామకంఠంలో ఆంక్షలు లేవు. కాకపోతే, అంతస్తుల మీద పరిమితులు ఉన్నాయి. 'ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్' కూడా నిర్వ చించారు. ఈ ఉత్తర్వు జారీ చేసిన రెండు నెలలలోనే ప్రభుత్వమే ఉల్లంఘనలకు నాంది పలికింది. ఒక పరిశోధన ల్యాబ్‌కు అనుమతిచ్చారు. అప్పట్లో ఇది ఎవరికీ తెలవదు. ఆ సంస్థ భవన నిర్మాణం 2002లో హిమాయత్ నగర్ గ్రామం దగ్గర మొదలు పెడితే తెలిసింది. ఇంకొక ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చారు. దాని మీద సుప్రీం కోర్టులో హోరాహోరీ పోరాటం జరిగింది. ఆఖరున సుప్రీం కోర్టు అన్ని కాలుష్య కార్యకలాపాలు నిలిపి వేయాల్సిందే అని 2000 సంవత్సరంలో తీర్పు ఇచ్చింది. హైదరాబాద్ విమానాశ్రయం కూడా ఈ ఉత్తర్వు పరిధిలోకి వస్తుంది. ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పడిన ఈ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ప్రభుత్వం ధారాదత్తం చేస్తే, అందులో 2 వేల ఎకరాలు 111 జీవో పరిధిలోకి వస్తుంది అని అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో వ్యాజ్యం వేస్తే, అనేక వాదనల తరువాత ఈ వ్యాజ్యం కొట్టివేశారు. అంతకు ముందే, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ డెవెలప్‌మెంట్ అథారిటీ పేరిట ఆ ప్రాంతంలో జోనల్ నిబంధనలు తీసుకొచ్చారు. ఈ అథారిటీ పరిధిలో దాదాపు 1,700 ఎకరాలను బయో కన్జర్వేషన్ జోన్‌గా గుర్తించి (జీవో 111 పరిధిలో) నిర్మాణాల మీద పరిమితులు విధించారు. అయినా ఈ రెండు చెరువుల పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు ఆగలేదు. 2007లో ఈ విషయమై సుప్రీం కోర్టులో వ్యాజ్యం దాఖలు అయ్యింది. అంతకుముందే 2005లో (జీవో 952. నవంబర్ 25, 2005) ప్రభుత్వం 'ఈపీటీఆర్ఐ', 'ఏపీపీసీబీ'లతో కూడిన కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా రెండు చెరువుల కట్ట దాటి కూడా కొన్ని ఆంక్షలు విధించారు. ఆ మేరకు చెరువుల కట్ట కింద పారే మంచి నీటి కాలువలను సంరక్షించాలని ఇంకా కొన్ని అదనపు ఆంక్షలు చేరాయి. దాంతో ఇంకొక 86 గ్రామాలు దీని పరిధిలోకి వచ్చాయి. జీవో 111 కొనసాగించాలని సుప్రీం కోర్టు పునరుద్ఘాటించింది. 2015లో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఎదుట జీవో 111ను సవాలు చేస్తూ, అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నయంటూ వ్యాజ్యాలు వచ్చాయి. తెలంగాణా ప్రభుత్వం 2016లో (జీవో 839. డిసెంబర్ 7, 2016) ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, ఈ కమిటీ నిర్ణయం మేరకు తమ వాదన, నిర్ణయం ఉంటుందని కోర్టుకు తెలిపింది. కాగా ఆ కమిటీ 2019 వరకు నివేదిక ఇవ్వకపోవడం, ప్రభుత్వం స్పందించకపోవటంతో ఎన్జీటీ 111 జీవో కొనసాగింపు ఉంటుందని తీర్పు ఇచ్చింది. ధనికులు, పారిశ్రామికవేత్తలు, సినీ ప్రముఖులు ఇక్కడ వందల ఎకరాలు కొనుక్కుని ఫార్మ్‌హౌస్‌లు కట్టుకుని, నిర్మాణాల మీద ఉన్న ఆంక్షలను తుంగలో తొక్కారు. వీరిని నియంత్రించని ప్రభుత్వం చిన్న చితక కుటుంబాల మీద తన ప్రతాపం ఇప్పటికీ చూపెడుతోంది. వారి నిర్మాణాలకు ఎటువంటి ఆంక్ష లేకున్నా వారిని ఇబ్బంది పాలు జేస్తూ, పలుకుబడి ఉన్నవారు ఏమి చేసినా పట్టించుకోకపోవటం అలవా టైంది. ఈ విషయంగా జీవో 111 పట్ల అపోహలు పెంచారు. దీన్ని చూపెట్టి చిన్న, సన్నకారు రైతుల నుంచి భూమి బదలాయింపు చేసుకోవడం, అసైన్డ్ భూములను కబ్జా చేసుకోవడం మొదలైంది. ప్రశ్నించిన వారికి 111 బూచి చూపెట్టడంతో దాని పట్ల వ్యతిరేకత వచ్చింది. మీడియాలో కూడా అసందర్భ వ్యాఖ్యలతో అది ఇంకా పెరిగింది.

## విలువల విధ్వంసానికి అడ్డుకట్ట వేసేదెవరు ?

నైతికత అనేది ఒక వ్యక్తి లేదా ప్రజల సమూహం యొక్క మనస్సు యొక్క స్థితి . ఇది సాధారణంగా ఒక లక్ష్యాన్ని సాధించడానికి సామర్థ్యాలపై ప్రోత్సాహం లేదా విశ్వాసం యొక్క సానుకూల అర్థంతో ఉపయోగించబడుతుంది, అయినప్పటికీ ఇది ప్రతికూల అర్థాన్ని కలిగి ఉంటుంది. ఒక వ్యక్తి ఇలా చేస్తే మంచిది, ఇలా చేస్తే చెడు అనే వ్యక్తీకరణలు విలువలు అంటాము. ఒక విశేషణంగా , నైతిక అంటే ఏదో ఒక సామాజిక స్థాయిలో మంచిగా పరిగణించబడే వాటికి చెందినది లేదా సాపేక్షమైనది. సంభాషణ మరియు సాధారణ మార్గంలో, వ్యక్తి యొక్క ప్రవర్తనకు సంబంధించి ఏదో సరైనది , ఆమోదయోగ్యమైనది లేదా మంచిదని నైతికత సూచిస్తుంది . ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన అంశం నైతికత. నైతికత కు సార్వత్రిక, సార్వజనీనమైన నిర్వచనం ఏదైనా ఉందా అంటే లేదనే చెప్పాలి. ప్రదేశం, కాలమాన పరిస్థితులను బట్టి నైతికత లేక నైతిక విలువలు మారుతూ ఉంటాయి. పూర్వం బలమున్న వాడిదే రాజ్యం. బలమున్న రాజు, పక్కవాడి రాజ్యాన్ని ఆక్రమించుకోవడం రాజధర్మంలో భాగమే. మరి అది ఆధునిక యుగంలో దురాక్రమణగా పేర్కొంటున్నారు. కొన్ని మతాల్లో బహు భార్యత్వం సమ్మతమే. కానీ చాలా మతవిశ్వాసాలు దాన్ని తప్పంటున్నాయి. కొందరు అక్క కూతుర్ని, మరికొందరు పిన్ని కూతుర్ని పెళ్ళాడవచ్చంటారు. మరికొందరేమో అది అనైతిక అంటారు. పెళ్లి కాకుండా లైంగిక సంబంధం కలిగి ఉండటం చాలా సమాజాల్లో అనైతికం. కానీ కునామా వంటి ఆఫ్రికా తెగల్లో అమ్మాయి పెళ్లి చేసుకోవాలనుకున్న వాడి లైంగిక సామర్థ్యం కొన్ని రాత్రులు అతడితో గడపడం ద్వారా నిర్ధారించుకుని ఇష్టమైతే మనువాడుతుంది. లేకపోతే పొమ్మంటుంది. తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవించి అవసాన కాలంలో జాగ్రత్తగా చూసుకోవడం భారతదేశంలో నైతిక విధి. కానీ చాలా పాశ్చాత్యదేశాల్లో వృద్ధులైన తల్లిదండ్రులను, వయోవృద్ధులను హాస్టళ్ళలోనో, వేరే ఇళ్ళలోనో ఉంచే సంతానం కనిపిస్తుంది. అది అక్కడ అనైతికం కాదు. ఇలా చెప్పుకుంటూ పోతే నైతికత అనేది అనాది నుంచి ప్రాంతాన్ని, సమాజాన్ని బట్టి మారుతూనే ఉందని అర్థమవుతుంది. విద్య కేవలం బతుకుతెరువుకు మార్గంగా మాత్రమే కాకుండా, ఉన్నత విలువలను పరమ లక్ష్యంగా కలిగి ఉండాలి. ప్రస్తుత విద్యా విధానాన్ని చూస్తుంటే- అది జీవనోపాధిని, ఉన్నత విలువలనూ కలిగించేదిగా కనబడటం లేదు. విద్యార్థులకు మానవీయ విలువలు తెలియాలంటే ఆ కృషి ప్రాథమిక, మాధ్యమిక విద్యా స్థాయిలో జరగాలి. పిల్లల లేత మనసుల్లో కులం, మతం, ప్రాంతం వంటి సంకుచిత భావాలు తలెత్తకుండా చూడాలి. పాఠశాలలో 'విలువల' బోధనలో రోజూ కొంత సమయం కేటాయించాలని జాతీయ విద్యాపరిశోధనా మండలి గతంలో ఒక విధానపత్రాన్ని తయారుచేసింది. ఆ తర్వాత అది ఏమైందో ఎవరికీ తెలియదు. మన దేశంలో ప్రాథమిక, మాధ్యమిక, హైస్కూలు విద్యలను గరిపే పాఠశాలలు సాధారణ బాధ్యతలను కూడా నిర్వహించే స్థితిలో లేవు. ఉన్నత విద్యా వ్యవస్థ పరిస్థితి కూడా నీచ స్థితి దిగజారింది. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5.6 శాతం జనాభా అనగా 185 మిలియన్ల మంది ఇలా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి. మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనము. క్షణకాలం సంతోషం నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేస్తుంది. విద్యార్థి దశలోనే గాడి తప్పుతూ డ్రగ్స్ మత్తులో పడి యువత తమ బంగారు భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటోంది. ఒంటరితనం, మానసిక బలహీనత, ఉరికే యవ్వనం, ఇలా అనేక కారణాలతో కొందరు మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్నారు. ఈ మాదకద్రవ్యాలకు చాలామంది ఇంజనీరింగ్, మెడిసిన్ వంటివి చదువుతున్న విద్యావంతులే అలవాపడుతున్నారు. పరిస్థితి చేజారాక మానసిక వైద్యనిపుణల వద్దకు వస్తున్నవారి గణాంకాలు చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఐపీఎల్ ఇప్పుడు ఎవరి నోట విన్నా ఇదే మాట . చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ చర్చించుకుంటున్న ఆట క్రికెట్. క్రికెట్ పిచ్చి ఉన్న ఆటగాళ్లు, ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో టీవీలకే అతుక్కుపోతున్నారు. మరోవైపు పందెం రాయుళ్లు సందట్లో సడేమియా అనే చందంగా ఒకవైపు క్రికెట్‌ను ఆస్వాదిస్తూ నే మరోవైపు తమదైన శైలిలో బెట్టింగ్ కాస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న ఈ బెట్టింగ్‌లో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. పదిహేనేళ్ల క్రితం మొదలైన ఈ క్రికెట్ బెట్టింగ్ వ్యసనం, మొదట్లో కేవలం ఇండియా టీమ్ ఆడే మ్యాచ్ లకు మాత్రమే ఉండేది. రాను రాను ఇది మరింత ముదిరి పాకాన పడింది. ముఖ్యంగా టి-20 మ్యాచ్ లు ప్రారంభమైనప్పటి నుంచి బెట్టింగ్ జాఢ్యం ఊపందుకుంది. దీనికి తోడు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఐపిఎల్ యువతను మరింత కట్టి పడేసింది. ఐపియల్ మ్యాచులు ప్రతి ఏటా మార్చి నెల నుండి ప్రారంభమై మే నెలాఖరు వరకు కొనసాగుతుంటాయి. అప్పుడే పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్ పరీక్షలు, కామన్ ఎంట్రెన్స్ టెస్టులు జరుగుతుంటాయి. ఒకప్పుడు దేశాల మధ్య మ్యాచులు జరిగితే జాతీయ భావం ఉండేది. ఇప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ పేరుతో పదుల సంఖ్యలలో జట్లు ఉంటున్నాయి, ప్రతి జట్టులో స్వదేశీ విదేశీ ఆటగాళ్లు ఉంటున్నారు ఎవరు విజేతలో ఎవరు పరాజితులో అర్థం కావడం లేదు. ఫోర్, సిక్స్, వికెట్ కోల్పోయినప్పుడు చీర్ గర్ల్స్ తో నృత్యాలు. బెట్టింగ్ లకు బానిసలుగా మారిన చాలా మంది అమాయకులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా దేశంలో క్రికెట్ బెట్టింగులు జోరుగా కొనసాగుతున్నాయి. ఐపీఎల్ బెట్టింగ్ ఇంతకు ముందు నగరాలకే పరిమితం కాగా ప్రస్తుతం గ్రామాలకు కూడా పాకింది. బెట్టింగ్ లో ఎక్కువ శాతం యువత పాల్గొంటున్నారు. తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీతో క్రికెట్‌లో గెలుపోటములపై వారు పందాలు కాస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో యువతకు అధునాతన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు అందుబాటులో ఉండడంతో గుట్టచప్పుడు కాకుండా యువత ఆన్‌లైన్ ద్వారా బెట్టింగులకు పాల్పడుతున్నారు. చివరిగా బిగ్ బాస్ షోను బ్యాన్ చేయాలని చాలామంది డిమాండ్ చేస్తున్నారు. అసలు ఆ షోలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని, భావోద్వేగాలను రెచ్చగొడుతున్న రియాల్టీ షో ప్రజలకు అవసరమా ? వినోదాత్మక కార్యక్రమం అని పైకి చెబుతున్న చివరికి పనికిమాలిన కార్యక్రమం గా మిగిలిపోతుంది. బిగ్‌బాస్ హౌస్ లో కొంతమంది అమ్మాయిలు, అబ్బాయిలని వంద రోజులు ఉంచి రకరకాల టాస్కులని ఇస్తూ ఉంటారు. దీంతో ఈ షోపై గతంలోనూ చాలా అభ్యంతరాలు ఎదురయ్యాయి. ఈ షోని ఆపేయ్యాలంటూ చాలా మంది ప్రముఖులు గతంలోనే మాట్లాడారు. బిగ్‌బాస్ లో కొన్ని టాస్కులు శృతి మించి ఉండటమే కాకుండా, కంటెస్టెంట్స్ మధ్య ముద్దులు, కౌగలింతలు, ఒకరి మీద ఒకరు పడుకోవడం, కూర్చోవడం లాంటివి కూడా జరుగుతున్నాయి. షో రేటింగ్ కోసం ఇలాంటివే ఎక్కువగా చూపిస్తున్నారు. వీటివల్ల సమాజం చెడిపోతుందని, యువత తప్పుదారి పడుతుందని గతంలో పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు. దీనిపై కొంతమంది పోలీసులకి కంప్లైంట్ చేయడం, కోర్టులో కేసు వేయడం జరిగింది. సమాజంలో ఇన్ని అనర్థాలు జరుగుతున్నా ప్రభుత్వాలు వీటిని పెంపొందించే దిశగా ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి రోజు భారతీయ సంస్కృతి వారసత్వం గురించి మాట్లాడే వారు వీటిని నిషేధించడాన్ని ఎవరు కాదన్నారు. విదేశీ మద్యం, విదేశీ శీతల పానీయాలు, విదేశీ మొబైల్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు మొదలుకొని విదేశీ కొరియర్ అండ్ కార్గో కంపెనీలైన అమేజాన్, ఫ్లిప్ కార్ట్, స్నాప్ డీల్, ఈ బే, ఈ కామ్, స్విగ్గిస్, జొమాటో అన్నీ ప్రతి భారతీయుడి వంటింట్లో ఉంటే స్వదేశీ వస్తువులు వాడండి, వచ్చే పది సంవత్సరాలలో భారత్ భారత్ అగ్రగామి గా ఉంటుంది అనే ప్రసంగాలకు అర్థం లేదు.


**డాక్టర్ ముచ్చుకోట. సురేష్ బాబు,**
**రాష్ట్ర అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**
**9989988912**


## అనుసంధాన భాషగా హిందీ అవసరం లేదా?

జాతీయోద్యమ కాలం నుంచీ ఒక ఉమ్మడి భాషగా హిందీ వ్యాపించిన వాస్తవాన్ని కాదనలేం. మరీ ముఖ్యంగా హిందీ సినిమాల జనాదరణ (పాటలతో పాటు) మూలంగా దేశం నలుమూలలా హిందీ భాషను అర్థం చేసుకోగల వాతావరణం ఏర్పడింది. సాహిత్యపరంగా ప్రేమ్‌చంద్, రాహుల్ సాంకృత్యాయన్, జయశంకర్ ప్రసాద్, దిన్‌కర్ నిరాలా వంటి రచయితలు కవులు, తెలుగుతోపాటు ఇతర భారతీయ భాషల్లోనూ పాఠకుల ఆదరణ పొందారు. ప్రస్తుతం హిందీ దేశవ్యాప్తంగా ఒక అధికార భాషగా లేదా అనుసంధాన భాషగా వాడుకలో ఉన్నప్పటికీ... హిందీయేతర ప్రాంతీయులకు ముఖ్యంగా దక్షిణాది ప్రాంతాలకు అభ్యంతరాలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు ఇంగ్లిష్ ప్రాబల్యం పెరిగిన తర్వాత, హిందీ వెనుకబడిపోయింది. ఇక అసలు వివాదమెక్కడంటే భారతీయ భాషల్లో గుర్తింపు పొందిన (ఇంగ్లిష్‌తో సహా) 23 భాషలన్నీ జాతీయ భాషలే అనే యథార్థాన్ని హిందీవాదులు విస్మరించడం! ఫలితంగా హిందీ భాష ఆధిపత్యమనే ప్రమాదమున్నదని... ముఖ్యంగా తమిళనాడులో వ్యతిరేకత పెరిగింది. అయినా అక్కడే చెన్నైలో 'దక్షిణ భారత హిందీ ప్రచార సభ' చేసిన భాషా సేవను తక్కువగా అంచనా వేయలేం. జాతీయ సమైక్యతకు హిందీ ఒక వాహికగా ఉండగలదనే నమ్మకమే ఆ ప్రచారానికి దోహదపడింది. ఇక ప్రాంతాల పరస్పర సంబంధాల రీత్యా, మన ఫెడరల్ వ్యవస్థకు అనుగుణంగా త్రిభాషా సూత్రాన్ని అమలు చేశారు. కానీ ఆచరణలో మాత్రం దక్షిణాది వారంతా మాతృభాషతోపాటు హిందీ ఇంగ్లిష్ నేర్చుకొంటే... ఉత్తరాది వాళ్లు మాత్రం తమ హిందీతో పాటు ఇంగ్లిష్‌తో సరిపెట్టుకొన్నారు. ప్రయోగ రీత్యా హరియాణా పంజాబ్, బిహార్‌ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల్లో దక్షిణాది భాషలను అక్కడి కొన్ని విద్యాలయాల్లో బోధించినా ప్రోత్సాహం లభించలేదు. ఈ వైరుధ్యం వల్ల ఈనాటికీ దక్షిణాదిఉత్తరాది ప్రజల మధ్య భాషాపరంగా ఒక అగాథం మిగిలిపోయింది. బహుభాషా రాష్ట్రాలుగా ఉన్న ఈ దేశంలో... ప్రాంతీయంగా అక్కడి భాష అధి కార భాషగా ఉన్నప్పటికీ చాలావరకు ఇంగ్లిష్‌లోనే పరిపాలన సాగుతున్న యథార్థాన్ని కాదనగలమా? తమిళనాడు మరికొన్ని రాష్ట్రాలు తప్ప ఇతరత్రా అక్కడి ప్రజల భాషలో అధికార తతంగ మంతా ఇంగ్లిష్‌లోనే కొనసాగుతోంది. మరోవైపు హిందీని కేంద్ర ప్రభుత్వం రైల్వే విభాగాల్లో, బ్యాంకు, పోస్టల్ సర్వీసుల్లో సమాంతరంగా ప్రవేశపెట్టి అధికార భాషగా చాలాకాలం కిందటే అమలు చేసింది. ఇక్కడే ఒక ఆచరణాత్మక వాస్తవాన్ని గుర్తించక తప్పదు. కేంద్రరాష్ట్ర సంబంధాల్లో, కేంద్ర పాలనలో మిగతా 22 భాషలను అధికార భాషలుగా అమలు చేయడం ఆచరణలో అసాధ్యం. అందువల్ల ఉమ్మడి భాషలుగా ఇంగ్లిష్‌హిందీ భాషలు మన వ్యవహారంలో అనుసంధానంగా కొనసాగుతున్నాయి. ఈ వాస్తవాన్ని తిరస్కరించి, హిందీ పట్ల ద్వేషం పెంచుకోవడం భారతీయ భాషల పట్ల అపచారమే! బ్రిటిష్ సామ్రాజ్య వ్యాప్తి ద్వారా ఇంగ్లిష్ (మనదేశంలో వలస పాలన) ఇండియాలోకి ప్రవేశించిన తర్వాత ఆ భాషను మనం సామ్రాజ్యవాద భాష అని తిరస్కరించామా? ఒకప్పుడు లోహియా సోషలిస్టులు 'అంగ్రేజీ హఠావో' (ఇంగ్లిష్‌ను తొలగించండి) అని ఉద్యమించినా, ఉపాధి రీత్యా, సాంకేతిక తదితర విద్యాబోధనా మాధ్యమంగా ఇంగ్లిష్ అనివార్యమై ప్రాథమిక స్థాయి నుంచే దానిని నేర్చుకోవాలనే స్థితికి చేరుకున్నాం. మరో అతి ముఖ్యమైన అంశం అనుసంధాన భాషగా



హిందీ ఈ దేశంలో అత్యధిక ప్రజలు మాట్లాడుతున్న భాష. భాషా పరంగా అతి సులువుగా నేర్చుకోవచ్చు. ఒక రచయితగా నేను ఈరోజు హిందీలో కూడా రచనలు చేయగలుగుతున్నాను. హైస్కూలు స్థాయి నుంచి 'త్రిభాషా సూత్రం'లో భాగంగా హిందీ రెండో భాషగా నేర్చు కోవడం వల్ల అది సాధ్యమైంది. గతంలో ఉర్దూ పదాల కలయికతో 'హిందూస్తానీ' భాషగా ప్రజల్లోకి వెళ్లిన హిందీని, ఉత్తరాది భాషా దురభిమానులు పనిగట్టుకుని సంస్కృతభూయిష్టంగా, పరిమితు ల్లోకి నెట్టివేశారు. అందువల్లే హిందుత్వ ఛాదస్తుల ప్రమాదం మరింతగా భాషాపరంగా ఉందని చాలామంది భయపడుతున్నారు. ఇతరత్రా హిందీ మెజారిటీ ప్రజల భాష అనే వాదన పట్ల కొన్ని అభ్యంతరాలున్న మాట కూడా వాస్తవం. 'ది పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' ప్రధాన సంపాదకుడు, ప్రముఖ భాషావేత్త, జీఎన్ దెవీ వివరణ ప్రకారం 2011లో నమోదైన (సంఖ్యాపరంగా) హిందీ భాషీయులు 52.83 కోట్లు. అయితే ఈ హిందీ అనే ప్రాంతా లలోనే భోజ్‌పురి, మైథిలి, ఛత్తీస్‌గఢ్, రాజస్థానీ, పవాడీ మొదలైన స్థానిక భాషలు కలిసి ఉన్నాయి. వీటిని తీసివేస్తే, హిందీ అనేది 32 శాతానికి దిగి వస్తున్నదని దెవీ వాదన. హిందీ ఆధునికమైన భాష. ఇతర ప్రాచీన భాషలతో పోల్చితే వయస్సులో చిన్నదే. దెవీ భావిస్తున్నట్టు హిందీ అందమైన భాష. సాహిత్యపరంగా గౌరవ స్థానాన్ని సాధించుకున్నది. హిందీ సినిమా జనామోదం వల్ల దేశానికి ఎంతో ఖ్యాతిని, విదేశీ మారకాన్ని సంతరించి పెట్టింది. భౌగోళికంగా, చారిత్రక కారణాల వల్ల, పాలనా సౌలభ్య రీత్యా హిందీని అనుసంధాన భాషగా గౌరవించాలి. ఇంగ్లి ష్‌తో పాటు హిందీ అవసరాన్ని గత వందేళ్ల చరిత్ర నిరూపించింది.

# బదిలీలు,పదోన్నతులపై ప్రభుత్వానికి కరువైన చిత్తశుద్ధి

## ఉద్యోగమే లక్ష్యంగా చదవండి:ప్రభుత్వ విప్ బాల్కసుమన్



బెల్లంపల్లి మే 2 ప్రజా పాలన ప్రతినిధి: ప్రతి ఒక్కరూ, ఉద్యోగమే లక్ష్యంగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని, ప్రభుత్వ విప్, చెన్నూరు శాసనసభ్యులు, బాల్క సుమన్ అన్నారు. 75 లక్షల డి ఎం ఎఫ్ నిధులతో బెల్లంపల్లిలో నిర్మించిన గ్రంధాలయా భవనాన్ని , మరియు 200 మంది కి శిక్షణా ఇచ్చే కార్యక్రమానికి, సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మంచిర్యాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణిగుంట్ల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీల్లు, నిధులు, నియామకాలు, అనే నినాదంతో, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉద్యమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టులు నిర్మించుకునీ మన నీళ్లను మనమే వాడుకుంటున్నామని, అలాగే స్థానిక సంపదను అభివృద్ధి చేసుకొని మన నిధులను మనమే ఉపయోగించుకుంటున్నా మని, నియామకాల విషయంలో కాస్త ఆలస్యమైనా 90 వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్లు జారీ చేసి, ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నదని అన్నారు, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గ పరిధిలోని గ్రంథాలయంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఖర్చుతో నే, నిష్ణాతులైన సిబ్బందితో శిక్షణ ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ, యువకులు, ఉద్యోగమే లక్ష్యంగా శిక్షణ పొంది స్థానిక ఉద్యోగాల్లో, స్థానికులే ఉద్యోగాలు పొందాలని. అందుకే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, జిల్లాల వారీగా, జోన్ల వారీగా ఎక్కడివారక్కడ 95 శాతం ఉద్యోగాలు పొందే విధంగా, రాష్ట్ర పత్తి ద్వారా ఉత్తర్వులు తెప్పించామని, ఇలాంటి అవకాశం దేశంలోని ఏ రాష్ట్రానికి కూడా లేదని , ఆ ఘనత కేసీఆర్ ఒక్కనికే దక్కుతుందని అన్నారు. పెద్ద పెల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత మాట్లాడుతూ శిక్షణ పొంది నిరుద్యోగులు ముఖ్యంగా టైమ్ వృధా చేయకుండా సద్వినియోగం చేసుకుంటూ , నమ్మకము, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో, కష్టపడి చదివితేనే ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి వైస్ చైర్మన్ తోంగల సత్యనారాయణ, బెల్లంపల్లి, ఆర్డిఓ శ్యామలా దేవి, తాసిల్దార్ కుమారస్వామి, మునిసిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బి, సుదర్శన్, ఏఎంసీ చైర్మన్ గడ్డం కళ్యాణి, మున్సిపల్ కౌన్సిలర్లు , కో ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీలు ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిదులు, ఉద్యోగాల శిక్షణ కోసం ఎంపికైన రెండు వందల మంది యువతీ, యువకులు, గ్రంథాలయ సంస్థ సిబ్బంది, అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి జాతర



కొమురం భీమ్ జిల్లా ?ెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గ దేవి స్వయంభూ శ్రీ మహంకాళి ఆలయం లో మహంకాళి అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించటం జరిగింది. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి జిల్లాల నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి భక్తులు ఉదయం నుండే బారులుతీరారు. వచ్చిన భక్తులు ఆలయం వద్దే అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనాలు సమర్పించారు. అమ్మవారి కళ్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారిని రెబ్బన ఎస్ఐ. భవాని సేన్ గారు, తిర్యాని ఎస్ఐ. చుంచు రమేష్ గారు, వాంకిడి సిఐ. రమేష్ గారు, బెల్లం పల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమందుల స్వరూప రమేష్ గారు, రెబ్బన మాజీ ఉప్ప సర్పంచ్ బొమ్మినేని శ్రీదర్ గారు మహిళ అధ్యక్షురాలు అరుణ మురళి గౌడ్, మన్యం పద్మ గారు దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా పోలీసు భద్రత సిబ్బంది, ఆలయ కమిటీ ఏర్పాట్లు నిర్వహించారు. జాతర సందర్భంగా మజ్జిగ పంపిణీ, త్రాగు నీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ ఆలయ అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్ గ్రామ సర్పంచ్ రాజ్యలక్ష్మి తిరుపతి పాల్గోన్నారు.

కరీంనగర్,మే 2 ప్రజాపాలన:బడిబాటకు ముందే టీచర్లు కొత్త బడుల్లో చేరేలా మొత్తం బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ పూర్తి చేయాలిఅని,పదో తరగతి పిల్లలకు మధ్యాహ్న భోజనం కొనసాగించాలిఅని, లిసి పి ఎస్ ను రద్దు చేయకపోతే పోరాటాలు తీవ్రతరం చేస్తామని కరీంనగర్ జిల్లా టీపీటీఫ్ అధ్యక్షులు పోరెడ్డి దావెూదర్ రెడ్డి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు, లిటీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాలని,లేదంటే గత మూడేండ్లుగా ఆశ పెట్టినట్లుగానే ఇప్పుడూ జరుగుతుందనీ,కరీంనగర్ టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దామోదర్ రెడ్డి,ప్ర. కార్యదర్శి అర్ చంద్ర శేఖర్ రావు లు అన్నారు. బదిలీలు, పదోన్నతులు సజావుగా సాగాలంటే జి.ఓ.317 సమస్యలన్నింటిని తక్షణవే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 13 జిల్లాల్లో భార్యాభర్తల బదిలీలు, పరస్పర బదిలీలు, ఒంటరి మహిళల ప్రాధాన్యత వంటి అంశాల పరిష్కారాల కోసం ఉపాధ్యాయులు ఆవేదన తో ఎదురు చూస్తున్నారన్నారు. 317 జీ వో ద్వారా ఏర్పడిన అప్పీలు దాదాపు 4 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయి, పరస్పర బదిలీల కేసులు సుమారు గా 9వేల కు పై చిలుకు కోర్టు జోక్యం తో అమలు కు నోచుకోవడం లేదన్నారు. దీనికి తోడు జూన్1 నుంచి బడిబాట నిర్ణయించినందున పదోన్నతుల, బదిలీ ల పై నీలి నీడలు కమ్ముకున్నాయి అని దానికంటే ముందే టీచర్లు కొత్త బడుల్లో చేరాలంటే ఈ మొత్తం ప్రక్రియలు వేసవి సెలవుల్లోనే పూర్తి చేసేందుకు ప్రభుత్వం, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. పదో తరగతి పిల్లలు దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వస్తున్నందున మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర రాష్ట్రాల్లో చేస్తున్నట్లుగానే సి.పి.ఎస్ ను రద్దు చేయాలని, లేనట్లయితే పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జూన్ 1 నాటికి పాఠ్య పుస్తకాలను ప్రతి విద్యార్థికి అందించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ పాఠశాల ల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, ఎస్,ఎస్ ఏ తొలగించిన 2వేల 500మంది పార్ట్ టైం ఉద్యోగ ఉపాధ్యాయలును వెంటేనే విధి నిర్వహణలో కి తీసుకొని వారికి నాయ్య%శీ% చేయాలి అని కోరారు. అలాగే వేసవి సెలవుల్లో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే ఉపాధ్యాయలకు పరిక్షల ఉత్తర్వులు జారీ చేసిన నుండి పరీక్షలు ముగిసేవరకు ఎర్నెడ్ లీవుల ను మంజూరు చేయాలని వీరు డిమాండ్ చేశారు, అన్ని ప్రభుత్వ పాఠశాల ల్లో జూన్ నాటికి మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి దామోదర్ రెడ్డిలు కోరారు.

## ప్రజావాణి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

కరీంనగర్,మే 2 ప్రజాపాలన :ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్ (లోకల్ బాడీల్), శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 231 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు పంపినట్లు వారు తెలిపారు. ఇందులో అత్యధికంగా ఎస్సీ కార్పోరేషన్ కు చెందినవి 110, రెవెన్యూకు సంబంధించినవి 77, మున్సిపల్ కు చెందినవి 13, కాగా ఇతర శాఖలకు సంబంధించినవి 31 ఉన్నాయని అదనపు కలెక్టర్లు తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, కలెక్టరేట్ ఏ.ఓ లక్ష్మారెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస రావు, అగ్నిమాపక శాఖ అధికారి వెంకన్న, పశుసంవర్ధక శాఖ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఏ.డి, ల్యాండ్ జయశంకర్, డి.వై.ఎస్.ఓ, రాజవీర్, జిల్లా సంక్షేమ అధికారి పద్మావతి, మెప్మా పీ.డి రవిందర్, ఎల్.డి.యం,, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేష్, జిల్లా పరిశ్రమల శాఖ, అటవీశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, డిప్యూటీ తహశిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై మండలస్థాయి అధికారుల సమావేశం



మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంబాల్య వివాహాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం గ్రామాలలో వివాహాలు జరిగేటప్పుడు ముందుగానే తగు సమాచార సేకరణ చేయాలని, వధువు, వరుడు వయసుల కు స్టూడెంట్ సర్టిఫికెట్ మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వధువు వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలి, వరుడు వయసు 21 సంవత్సరాలు నిండి ఉండాలి అని తెలియజేసారు. ఏదైనా బాల్య వివాహం జరిగినట్లు నిరూపణ ఐతే ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ గారలు బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. కావున మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శి లు మరియు సర్పంచ్ లు వివాహాల విషయంలో అప్రమత్తంగా వుండి, బాల్య వివాహాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేయనైనది. ఇట్టి సమావేశంలో ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ రాజేష్ ఎంపీఓ టీ వి ఎల్ ఎన్ శాస్త్రి , మున్సిపల్ కమీషనర్ రమాదేవి , ఎంఈఓ ప్రభాకర్ , సీడీపీఓ శారద శాంతి ఏసీడీపీఓ వీరభద్రమ్మ పాల్గొన్నారు.

## సెంట్ జూడ్స్ చర్చి భూమి అన్యాక్రాంతం

### హైదరాబాద్ చర్చి డయాసిస్ సొసైటీ చాన్సలర్ ఫాదర్ విక్టర్



వికారాబాద్ బ్యూరో 02 మే ప్రజాపాలన : సెంట్ జూడ్స్ చర్చి భూమి అన్యాక్రాంతం అవుతుందని హైదరాబాద్ చర్చి డయాసిస్ సొసైటీ చాన్సలర్ ఫాదర్ విక్టర్ ఆరోపించారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎస్ఏపి కళాశాలకు ఎదురుగా 3 ఎకరాల 27 గుంటల భూమి కలదని పేర్కొన్నారు. ఆలంపల్లి గ్రామ వాస్తవ్యుడైన వడ్ల రాములుకు చెందిన భూమిని ఫాదర్ రాయప్ప కొని సెంట్ జూడ్స్ చర్చి పేరిట మార్చారని వివరించారు. సెంట్ జూడ్స్ చర్చికి సంబంధించిన భూమిలో కొందరు ఆక్రమణదారులు షెడ్ నిర్మించి, మొక్కలు నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారని స్పష్టం చేశారు. అక్రమంగా ఆక్రమించిన భూమిలో విద్యుత్ కనెక్షన్ ఎలా ఇవ్వగలిగారని ఆయన ప్రశ్నించారు. చర్చి సొసైటీకి చెందిన భూమిని అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలని ఫాదర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ చార్లెస్, ఫాదర్ ఆరోగ్యం, ఫాదర్ఆనంద్, ఫాదర్ ఆరోగ్య రెడ్డి, ఫాదర్ సుందర్, ఫాదర్ అలెక్స్, ఫాదర్ గ్రీన్వే, ఫాదర్ఆరోగ్య స్వామి, ఫాదర్ వినయ్, ఫాదర్ మైఖేల్, జివికె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హత్యయత్న కుట్రను చేదించిన పోలీసులు



రాయికల్ , మే 02(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం లోని రామాజీ పేట గ్రామ సర్పంచ్ రమాదేవి భర్త మోహన్ హత్య కుట్ర చేదించిన ఘటన రాయికల్ మండలం లో లో జరిగింది జగిత్యాల డి.ఎస్.పి ప్రకాష్ ,రూరల్ సి.ఐ కృష్ణ కుమార్, రాయికల్ ఎస్సై పి .కిరణ్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రామాజిపేట గ్రామానికి సంబంధించిన పల్లె ప్రకృతి వనం ,స్మశాన వాటిక నిర్మాణం, బస్టాండ్ తొలగింపు ,సెల్ టవర్ నిర్మాణం మొదలగు గ్రామానికి సంబంధించిన విషయాలను మనసులో పెట్టుకొని ని మోహన్ రాజకీయ ప్రత్యర్థులైన పా లెపుబాలరాజు, కొల శంకర్ ,చల్ల శేఖర్, చల్ల రాజేందర్ అనువారు బెజ్జంకి మోహన్ ను చంపితే 15 లక్షల రూపాయలు సూఫారి ఇస్తామని రాయికల్ గ్రామానికి చెందిన కొత్తపెల్లి అరవిందుకు ఆఫర్ చేయగా అట్టి హత్యకు కుట్ర సంబంధించిన ఆడియో రికార్డు చేసిన అరవింద్ తన స్నేహితుడైన రుద్ర వేణి శ్రీనివాస్ కు ఇవ్వగా శ్రీనివాస్ మోహన్ కు తెలియజేశాడు .మోహన్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు, ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు .పోలీసులు ఆదివారం రోజు రహస్య సమాచారం ద్వారా బాలరాజును ,కొల శంకరులను పట్టుకొని రిమాండ్ కు తరలించారు .మిగతా ఇద్దరూ చల్లా శేఖర్, రాజేందర్ పరారీలో ఉన్నారు .

## రూ7 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం



మేడిపల్లి, మే 2 (ప్రజాపాలన ప్రతినిధి) ):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ శివసాయి నగర్ కాలనీలో రూ7 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల పనులను స్థానిక కార్పొరేటర్ కొడే పోచయ్య, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి,ప్రభు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లపై ఉన్న శ్రద్ధ" డిగ్రీ కళాశాలల పై ఎందుకు లేదు": డివైఎఫ్ఐ, టిపిజిఎస్



ఆసిఫాబాద్ జిల్లా మే 02 (ప్రజాపాలన, ప్రతినిధి) : కేబీ జిల్లాలో 2016 -17,విద్యా సంవత్సరం నూతనంగా మహిళా గిరిజన డిగ్రీ కళాశాల మంజూరు చేసి 5 సంలు అవుతుందని, కిరాయి భవనములో లోఉన్న డిగ్రీ కాలేజీ ని యజమాని ఖాళీ చేయాలని చెప్పడంతో ప్రిన్సిపాల్ ఇతర జిల్లాకు తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని డివైఎఫ్ఐ, టీపీజీఎస్ ,ఆధ్వర్యంలో సోమవారం డిఆర్ఓ కథం సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, టిపిజిఎస్,నాయకులు మాట్లాడుతూ 2016 - 17 విద్యా సంవత్సరం గా మంజూరు చేసి మహిళా గిరిజన డిగ్రీ కళాశాలను ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు సొంత భవనాన్ని ఏర్పాటు చేయలేదన్నారు జిల్లాలో అనేక వార్డు స్థానాలు పూర్తి చేస్తున్నారని సినిమా థియేటర్ కూడా పూర్తి చేశారన్నారు రు కానీ విద్యార్థులు చదువుకోవడానికి కనీసం డిగ్రీ కళాశాలకు సొంత స్థలం భవనాన్ని నిర్మించడం పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజా ప్రతినిధులు అధికారులకు సినిమా థియేటర్ ల మీద ఉన్న శ్రద్ధ డిగ్రీ కాలేజీ పైన ఎందుకు లేదని ప్రశ్నించారు వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి జిల్లాలో మహిళా గిరిజన డిగ్రీ కళాశాల భవనాన్ని మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు బోర్కట్టే శ్యామ్ రావు, టిపిజిఎస్ రాష్ట్ర నాయకులు కోరంగే మాలశ్రీ, జిల్లా అధ్యక్షుడు కోట శ్రీనివాస్, టీకానంద్ లు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన బట్టలు విక్రయించాలి



మేడిపల్లి, ఏప్రిల్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) వినియోగదారులకు నాణ్యమైన బట్టలు విక్రయించాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి బట్టల షాపుల యజమానులకు సూచించారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో 12వ డివిజన్ బుద్ధ నగర్ కాలనీలో ఎంపీ ఫ్యాషన్స్ బట్టల షాపు ను స్థానిక కార్పొరేటర్ అమర్ సింగ్,డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగేందర్ రెడ్డి, కౌడె పోచయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోరంజన్ రెడ్డి, బట్టల షాపు నిర్వాహకులు, కాలని పెద్దలు, కాలని వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి



మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రీవెన్స్ డే లో ఆర్జీదారులు ఇచ్చిన ఫిర్యాదులను తక్షణవే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధిర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలకు సంబంధించి మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలు సంబంధిత శాఖ మండల స్థాయి అధికారులు మండల స్థాయి లోనే పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఆయా శాఖల జిల్లా అధికారులు పరిష్కరించాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మధిరలో గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రీవెన్స్ డేలో ఎక్కువమంది అర్జీదారులు భూ సమస్యలు పరిష్కరించాలని పెన్షన్లు, డబుల్ బెడ్రూం గృహాలు, రుణాలు అందించాలని దరఖాస్తులు అందజేశారు. దాదాపు మొత్తం వివిధ శాఖలకు సంబంధించి 200 ఫిర్యాదులు వచ్చాయి. ఆర్జీ దారులు దరఖాస్తు చేసుకున్న సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించాలని సూచిస్తూ కలెక్టర్ గౌతమ్ ఆయా శాఖల అధికారులకు పంపించారు. గ్రీవెన్స్ డేలో ప్రధానంగా వచ్చిన సమస్యలలో మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన దేవరకొండ కవిత అనే వికలాంగురాలు చెప్పులు షాపు పెట్టుకునేందుకు లోను కోసం దరఖాస్తు చేసుకుంటే బ్యాంకు అధికారులు సాంక్షన్ ఆర్డర్ ఇచ్చి రుణం ఇవ్వకుండా తిరుగుతున్నారని దరఖాస్తు చేసుకున్నారు.

దీనిని పరిశీలించి సమస్య పరిష్కరించాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారికి కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన చావా రవి, వెంకటాచారి, కోటిరెడ్డి తదితరులు గ్రామంలో త్రాగు నీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో వెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్కూరి రామారావు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు సంబంధిత సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. మధిరకు చెందిన మార్తా రాములు తన భూమి ధరణి లో నమోదు కాలేదని కలెక్టర్ కు దరఖాస్తు చేయగా దీనిని పరిశీలించవలసిందిగా స్థానిక తహశీల్దార్ రాజేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి వి అప్పారావు ఖమ్మం ఆర్డిఓ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నారాయణ



కోరుట్ల, మే 02 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా గోరుమంతుల నారాయణ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో కోరుట్లకు చెందిన సీనియర్ జర్నలిస్టు నారాయణ ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను సాయశక్తులా కృషి చేస్తానని జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నారాయణ లు పలువురు జర్నలిస్టులు అభినందించారు.

## ఇనామ్ కు ఇచ్చిన భూమి దౌర్జన్యంగా ఆక్రమణకు ప్రయత్నం

### వడ్ల రాములు కు ఈనామ్ గా ఇచ్చిన భూమి



వికారాబాద్ బ్యూరో 02 మే ప్రజా పాలన : వికారాబాద్ పట్టణ పరిధిలోని ఆలంపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 241, 242 లోని 3 ఎకరాల 27 గుంటల ఇనామ్ పట్టా భూమి కలదు. ఇట్టి భూమిని వడ్ల రాములు వారసులగు వడ్ల మల్లేశం వడ్ల సత్యనారాయణ వాళ్ళ కుటుంబ సభ్యులందరూ ఈ భూమిని 1954 నుండి నేటి వరకు కూడా కాస్తు చేసుకుంటూ కబ్జాలో ఉన్నారు. అట్టి భూమిలో బోరు బావి, ఫెన్సింగ్, అన్ని పండ్ల రకాల చెట్లు భూ యజమాని వారసులు పెట్టారు. సెంట్ జూడ్స్ చర్చి సొసైటీ సభ్యులు ఈ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించడానికి సుమారు 100 మందితో కలిసి ప్రయత్నించారు. షెడ్ ధ్వంసం చేశారు. కడీలు విరగ్గొట్టి ఫెన్సింగ్ నష్ట పరిచారు. చెట్లను నేలమట్టం చేశారు. పట్టాదారులు ఆస్తి నష్టం చేయొద్దని మొరపెట్టుకున్నా వినకుండా దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 3 లక్షల ఆస్తి నష్టం కలిగించారని ఆక్రందన వ్యక్తం


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గౌండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## నూతనకల్లులో గణేశుల రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..



తల్లాడ, మే 2 (ప్రజా పాలన న్యూస్):ముస్లింల పర్వదినాన్ని పురస్కరించుకొని తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టారు. టిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల నాయకులు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరులు గణేశుల రవి ఆధ్వర్యంలో ఆయన స్వగృహం వద్ద ముస్లిం సోదరులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమం చేపట్టిన గణేశుల రవిని వారు అభినందించారు. తొలుత మసీదులో వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్. సైదులు, ఫకీరు, మైన్ ఉద్దీన్, సాదిక్, మైబ్లు, ఖాజామియా, నాగుల్ మీరా, మీరావలి, నాజీ, నాయకులు గణేశుల రవి, మాజీ సర్పంచ్ విలాసారపు నరసింహారావు, విలాసారపు రాములు, వరికొల్లు రమేష్, పొనుగుమాటి రమేష్, నలజాల మధు, వీరస్వామి, రాంబాబు, నాయుడు అప్పారావు, పోట్రూ శ్రీను, మాగంటి శ్రీను, రాము, వెంకటాచారి, ఎలక్ట్రికల్ చారి, హుస్సేన్, శ్రీకాంత్, అడపా మధు, బ్రహ్మం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రయాణికులతో అమర్యాదగా ప్రవర్తించిన పెట్రోలింగ్ పోలీసులపై విచారణకు ఆదేశించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్...



పాలేరు మే2 ప్రజా పాలన ప్రతినిధి పోలీస్ కమిషనర్ ఆదేశాలతో విచారణ చేపట్టనున్న అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ గౌష్ అలమ్.విచారణ అనంతరం వాస్తవాలు పరిశీలించి పెట్రోలింగ్ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు.బాధితుల లిఖిత పూర్వక ఫిర్యాదుతో విచారణకు ఆదేశించిన పోలీస్ కమిషనర్.ఖమ్మం జిల్లాగత రాత్రి ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని దుర్గారావు అతని భార్య భవానీ మరియు అమెసోదరుడు వెంకటేష్ తో కలిసి హైదరాబాద్ నుంచి తమ స్వగ్రామం కమలాపురం వస్తున్న క్రమంలో నేలకొండపల్లి వద్ద రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ప్రయాణీకులను అపి సంబంధం లేని ప్రశ్నలతోఇబ్బందులకు గురిచేశారని, ఎన్ని చెప్పినా వినిపించుకోకుండా అమర్యాదగా ప్రవర్తించారని బాధితులు ఈరోజు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ గారిని కలసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు.పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టనున్న అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ గౌష్ అలమ్.సంఘటనకు సంబంధించిన వివరాలు బాధితుల నుండి తీసుకొన్నారు. అనంతరం విచారణ చేపట్టి పెట్రోలింగ్ పోలీసు సిబ్బంది నుండి వివరణ తీసుకొనున్నారు. వాస్తవాలు పరిశీలించి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పెండింగులో ఉన్న భూముల సర్వే పనులు పూర్తి చేయాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 02 మే ప్రజాపాలన :జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూముల సర్వే పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి 117 అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూముల సర్వే పనులకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. సర్వే పనులను నెల రోజుల లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు గ్రామాల వారిగా ప్రణాళికలు సిద్ధం చేసి సర్వేయర్లలకు అందజేయాలని తెలిపారు. గ్రామాల వారిగా సర్వేలు పూర్తిచేసి రోజువారీగా ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. రెండు రోజుల్లో సర్వేల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్జీ దారులకు విఆర్ఎ , విఆర్ఓ ల ద్వారా నోటీసులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ లు తేదీల వారీగా షెడ్యూలు తయారుచేసి సర్వేయర్ లకు కు అందజేయాలని, రోజువారీగా సర్వే చేసిన పనులు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడంతోపాటు పూర్తి అయినవి ఆన్లైన్ లో లో క్లోజ్ చేయాలని తెలిపారు. సర్వే చేయడం పట్ల నిర్లక్ష్యం వహించే సర్వేయర్లలపై చర్యలు తప్పవని కలెక్టర్ అన్నారు. ముందుగా చిన్నచిన్న విస్తీర్ణం గల భూముల సర్వేలను పూర్తి చేయాలని, అదేవిధంగా గ్రామాల్లో సర్వే కి వెళ్తున్నప్పుడు ఆ గ్రామంలో దరఖాస్తులను పరిశీలించి అదే రోజు వాటిని పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో తాండూరు, వికారాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారులు అశోక్ కుమార్ విజయ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి కలెక్టరేట్ ఏఓ హరిత, తాసిల్దార్ లు సర్వేయర్లు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపును అరికట్టాలి

వికారాబాద్ బ్యూరో 02 మే ప్రజాపాలన :అక్రమ ఇసుక తరలింపు ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ తరలింపు పై జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తో కలిసి కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ లు, ప్రభుత్వం చేపట్టే వివిధ పనులకు గాను అనుమతులు ఉన్న ఆరు ప్రాంతాలలో మాత్రమే ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పనులకు కూడా ఎంత ఇసుక అవసరం ఉన్నది, ఎంత తరలిస్తున్నారని విషయాన్ని కూడా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాలి అంటే రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయవలసిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అక్రమ ఇసుక రవాణను అరికట్టేందుకు జిల్లాలో 6 చెక్ పోస్టులను , 2 ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, పోలీసు , మైనింగ్ శాఖల నుండి ఆరుగురు అధికారుల చొప్పున కమిటీలు వేసి సమన్వయంతో పని చేసినట్లైతే , అదేవిధంగా ఆరు టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసినట్లయితే ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని కొన్ని కొన్ని ప్రాంతాల్లో ఫిల్టర్ ఇసుక ను తయారు చేస్తున్నారని అటువంటి వాటిని తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వాహనాలకు నెంబర్ లేకుండా ఇసుక తరలిస్తున్నారని తహసిల్దార్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అటువంటి వాహనాలను సీజ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇసుక తవ్వకాలను అరికట్టేందుకు వాహనాలు వెళ్లే దారులకు కందకాలు, కంప ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక లభ్యతను బట్టి శాండ్ టాక్సీ పాలసీని తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కృష్ణన్ పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి వికారాబాద్, తాండూరు ఆర్డీవోలు విజయ కుమారి, అశోక్ కుమార్, తాసిల్దార్ లు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులపై ఎఫ్‌సీఐ దాడులు

నల్లగొండ: గడువు ముగిసినా కస్టమ్ మిల్లింగ్ బియ్యం ఇవ్వకపోవడంతో సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లోని 32 రైస్‌మిల్లుల్లో ఎఫ్‌సీఐ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైస్‌మిల్లులపై దాడులు కొనసాగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం ఏడు బృందాలు తనిఖీలు నిర్వహించగా, ఒక్కో బృందంలో 10మంది వరకు సభ్యులున్నారు. నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, మిర్యాలగూడ, నిడమనూరు, హాలియా, చిట్యాల మండల కేంద్రాల్లో సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తనిఖీలకు వచ్చిన అధికారులు తెలిపారు. ధాన్యం లేకుంటే నోటీసులిస్తారా? మిల్లులను సీజ్‌చేసి బ్లాక్ లిస్టులో పెడతారా? అనేది తెలియాల్సి ఉంది.

## మొహమ్మద్ హుస్సేన్ చారిటబుల్ ట్రస్ట్ నిత్యావసర సరుకుల పంపిణీ



మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో సోమవారం నాడు రంజాన్ పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ నజీర్ జమీర్ ఆధ్వర్యంలో ఆత్యావసర వస్తువుల పంపిణీలి రంజాన్ పండుగ సందర్భంగా ఖాజిపురం గ్రామంలోని నిరుపేదలకు సుమారు 30 కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు నలుగురు సాయం చేయడంలో మా వంతుమేము. సహకారం అందించాలని అప్పుడు ఆ ఆ ఆ దేవుళ్ళు అందరికీ ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు. ఖాజిపురం మాజీ సర్పంచ్ షేక్ నజీర్, మొహమ్మద్ జమీర్,,,మండల కో ఆప్షన్ సభ్యులు యం డీ. అహమద్ అలీ..గ్రామస్తులు సుహెబ్, అంజత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహావిష్కరణ



మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు కె.వి. ఆర్ టిఆర్ఎస్ నాయకులు కోటా రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం సొబ్బాయిగూడెం గ్రామంలో డా.అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై విగ్రహాలకు నివాళులు అర్పించిన టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ జగ్జీవన్ రావు ఆశయాలకు అనుగుణంగా మనందరం వారితో ఆశయాలతో ముందుకి వెళ్దామా వారు తెలిపారు ఇప్పుడు పరిస్థితుల్లో దేశంలో నిత్యావసర సరుకులు పేదవాడి గుండెల్లో బరువు అయ్యాయని ముందు ముందు రోజుల్లో పేదవాడు బతికే రోజులు లేవు అని తెలిపారు ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు నాయకులు వేల్పుల రవి, గ్రామ నాయకులు అలియపోగు రాము తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటివద్దకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి




ఇబ్రహీంపట్నం మార్చి తేది 2 ప్రజాపాలన ప్రతినిధి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో మంజూరైన 5లక్షల 55వేల 5వందల రూపాయల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రజాప్రతినిధులతో కలిసి స్వయంగా ఇంటింటికి వెళ్లి అందజేసిన తెరాస రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో లో బంటి ఫోర్స్ కార్యకర్తలు లబ్ధిదారులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి కళాశాలలో సీనియర్ విద్యార్థులు వీడ్కోలు పార్టీ




మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుశ్రీనిధి జూనియర్ కళాశాల జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బి. అంజన బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అతితక్కువ ఖర్చుతో అత్యంత విలువైన ఇంటర్ విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో కళాశాల, ఎర్రపాలెం అధినేత డి. సత్యనారాయణ రెడ్డి పాల్గొని విద్యార్థులకు విద్య ఎంతో విలువ్కెన దని, విద్యావంతులకు ఈ సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయని, విద్య వల్ల పేదరికం నుంచి బయట పడవచ్చని, విద్య యొక్క ప్రాముఖ్యత ను విద్యార్థులకు తెలియ పరిచారు, ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ విద్యార్థులు కో వీడు వల్ల నష్టం వాటిల్లింది అని, కాని ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థులకు సరైన శిక్షణఇచ్చి పరీక్షలకు సిద్ధం చేశా మని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్మికులకు సన్మానం



కోరుట్ల, మే 02 ( ప్రజాపాలన ప్రతినిధి):సి. ప్రభాకర్ భవన్ లో ఆదివారం రోజున రాత్రిమే డే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక రంగంలో విశిష్ట సేవలందించిన కార్మికులకు మెమెంటో శాలువాలతో సన్మానించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం 136 మే డే సందర్భంగా జరిగిన సభలో వివిధ ప్రభుత్వ సంస్థ,ప్రైవేటు రంగ పరిశ్రమలోని సంవత్సరం పొడవునా విశిష్ట సేవలందించిన కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం అంబేద్కర్ నగర్ స్కూల్ విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. ఎ . ఐ.టి . యు. సి జిల్లా నేతలు చిన్న విశ్వనాథం, సుతారి రాయులు, ఎండీ . ముక్రం, ప్రజా సంఘాల నేతలు పేట భాస్కర్ ,ఉత్సవ కమిటీ కన్వీనర్ రాస భూమయ్య, రామిళ్ళ రాంబాబు, ఎన్నం రాథ,లింగంపల్లి నరేష్,మాసం నరేందర్,రాచకొండ దేవయ్య పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

అంతకుముందు ఒకసారి డా॥ అందెశ్రీ, నేను కలిసి గోదావరి నది వెంట ప్రయాణం చేశాను. డా॥ అందెశ్రీ ప్రపంచంలోని నదులన్నిటినీ చూడాలని ప్రణాళికలు వేసుకున్నాడు. అలా అనేక దేశాలు తిరిగాడు. నదుల గురించి 'నది నడిచిపోతున్నది నావనై రమ్మన్నది' అనే మకుటంతో అనేక చరణాలు రాశాడు. గోదావరి నది ఆసాంతం చూడాలని సంకల్పంతో వచ్చాడు. ఒకప్పటి శాతవాహనుల రాజధాని అయిన కోటిలింగాల గ్రామాన్ని సందర్శించాము. ఆ గ్రామంలో ఎక్కడ తవ్వినా ఆనాటి ఆనవాళ్ళుగా కుండ పెంకులు, వగైరా కనపడ్డాయి. ఆమధ్యనే తిరిగి పురావస్తు తవ్వకాలు ప్రారంభించారని స్థానికులు చెప్పారు. కోటిలింగాల వద్ద ఒక త్రివేణి సంగమంలాగా ఉంటుంది. అవతలి ఒడ్డున లక్సెట్టిపేట ఉంటుంది. అక్కడనుంచి చూస్తే దక్షిణం, తూర్పున, ఆగ్నేయంలో మునులగుట్ట అని చూపించారు. బౌద్ధ భిక్షువు, తర్కశాస్త్రవేత్త దిగ్నాగుడు ఆ మునులగుట్టలోనే నివసించేవాడని మహాకవి కాళిదాసు మేఘసందేశంలో పేర్కొంటూ జాగ్రత్త సుమీ అటువైపు వెళ్లకు అని పేర్కొన్నాడు. కోటిలింగాలనుండి రాయపట్నం మీదుగా ధర్మపురి చేరాము. రాయపట్నంలో హనుమాండ్ల పటేల్ అనే ఆయన ఉండేవాడు. వాకబు చేస్తే కాలం చేశారని తెలిసింది. పూర్వపు రాయపట్నం బ్రిడ్జి ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలను కలుపుతుంది. దానిపక్కనే ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్ళవల్ల మునగకుండా చాలా ఎత్తున కొత్త బ్రిడ్జి కట్టారు. అక్కడనుంచి చూస్తే గూడెంగుట్ట కనపడుతుంది. గూడెంగుట్టలో సత్యన్నారాయణ స్వామి విగ్రహం వెలిసిందని పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి పౌర్ణమి రోజున అక్కడ వ్రతాలు, జాతర జరుగుతుంది. క్వారీ కాంట్రాక్టర్లు ఆ గుట్టను ఒక పక్కనుంచి ఎలుకలు కొరికినట్లుగా చాలామేరకు తినివేశారు. రాయపట్నం నుంచి తిమ్మాపురం మీదుగా ధర్మపురి చేరుకున్నాము. తిమ్మాపురం మిత్రులందరిని గుర్తు చేసుకున్నాము. ధర్మపురిలో సంగనభట్ల రామకిష్టయ్య దేవాలయాల సందర్శనను, ప్రత్యేక పూజలను ఏర్పాటు చేశారు. శివాలయం పక్కన గల పాత మిత్రుడి ఇంట్లో చక్కని భోజనాలు ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ సంఘం తరఫున ఉచిత అన్న సత్రం నిర్వహిస్తున్నారని మిత్రులు చెప్పారు. లక్ష్మీనరసింహ స్వామి గుడి ముందు కొంత విశాలంగా స్థలాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మీనరసింహ స్వామి గుడిపక్కన తిరుపతి దేవస్థానం సౌజన్యంతో కట్టిన వెంకటేశ్వర స్వామి గుడి తదితరాలు సందర్శించుకున్నాము. మా చిన్నత్త మిట్టపెల్లి ఈశ్వరమ్మ ఇంటికి ఆ పక్కనే ఉన్న మేరవాళ్ళ ఇంటికి, అవుసుల విశ్వనాథం ఇంటికి వెళ్ళాము. రామచందర్ రావు టీచర్ వృద్ధాప్యంలో కాళ్ళు లేవలేని స్తితిలో చూసి చాలా బాధ అనిపించింది. కళ కళ లాడిన ఆ వీధి ఎందుకో ఎండిపోయినట్టు, బోసిపోయినట్టు అనిపించింది. కటికవారిని తదితరులను పలకరించాను. పాత ముచ్చట్లు మాట్లాడుకున్నాము. మమ్మల్ని గైడ్ చేస్తున్న యువ టీచర్ మిత్రులు అపారమైన గౌరవంతో అందెశ్రీకి, నాకు కొత్త బట్టలు పెట్టి గౌరవించారు. అక్కడనుండి అందెశ్రీ, నేను గోదావరి వెంట చూడాలని కారులో వేంపల్లి వెంకట్రావుపేట దాకా దారులు తప్పుతూ చేరుకున్నాము. ఆ తర్వాత జగిత్యాలలోని దశాబ్దాల మిత్రుడు సిహెచ్.వి. ప్రభాకర్‌రావు, స్మిత దంపతులు నిర్వహిస్తున్న శాతవాహన హైస్కూల్‌లో విద్యార్థులను కలిశాము. ఖానాపూర్, మల్లాపూర్ మధ్యగల గోదావరి బ్రిడ్జిని చూశాను. ఆ రోజు అక్కడ తెలంగాణ ఉద్యోగంలో భాగంగా ఊరంతా కలిసి మానవహారం నిర్వహించి నినాదాలు ఇచ్చారు. అందులో కొద్దిసేపు పాల్గొన్నాము. జగిత్యాలలో మా పాత ఇంటిపక్కన గల వాణి జూనియర్ కాలేజి, తెలుగు పండిట్ శిక్షణ కళాశాలను సందర్శించాము. కౌశల్య తెలుగు పండిట్ శిక్షణ కళాశాల కరస్పాండెంట్‌గా పనిచేస్తున్న దశాబ్దాల మిత్రుడు, సీనియర్ రచయిత వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులను శీలం జగతీధర్ రిటైర్డ్ లెక్చరర్‌గారి సహకారంతో అనువదించి అచ్చువేసి డా॥ సి. నారాయణరెడ్డి తదితరుల మెప్పు పొందిన ఎం.వి. నర్సింహారెడ్డిగారు అతిథి మర్యాదలు చేశారు. సత్కారం నిర్వహించారు. అలా ధర్మపురి జ్ఞాపకాల్లో అందెశ్రీ రావడంవల్ల మరోసారి అందరిని గుర్తు చేసుకున్నాము. ధర్మపురిలో మా వద్దకు వచ్చి కలిసినవారిని తప్ప మిగితా మిత్రులను కలవలేకపోవడం, సమయం లేకపోవడం ఇప్పటికీ బాధ అనిపిస్తుంది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## పబ్బతి వెంకట మోహన్ రావు, పబ్బతి శ్రీనివాసరావు, పబ్బతి రాజ్యలక్ష్మి ల ప్రధమ వర్ధంతి



మధిర మే 1 మే ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త పరస గ్రూప్ అధినేత సాయిబాబా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు వారి కుటుంబం మోహన్ రావు తమ్ముడు శ్రీనివాసరావు రాజలక్ష్మి వారికి కి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు వారిలో కాంగ్రెస్ నుంచి మండల పట్టణ అధ్యక్షుడు కిషోర్ రమణ గుప్తా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ కట్ట గాంధీ టిఆర్ఎస్ నాయకులు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు టిఆర్ఎస్ నాయకులు జయకర్ వారితో పాటు పలువురు ప్రముఖులు నాయకులు కలిసి కీర్తిశేషులు పబ్బతి వెంకట మోహన్ రావు, పబ్బతి శ్రీనివాసరావు, పబ్బతి రాజ్యలక్ష్మి ప్రధమ వర్ధంతి సందర్భంగా శ్రీ దివ్య సాయి బాబా వారి కళ్యాణ మండపం లో "సంస్మరణ సభ' నిర్వహించినారు అనంతరం ఈ సందర్భంగా పలువుర్ను ప్రముఖులు ఆర్య వైశ్యులు మాట్లాడుతూ పబ్బతి వారి కుటుంబంమధిరలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ చేస్తూ ప్రజలు చేస్తూ ప్రజలు మన్ననలు పొందుతూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అనేక మందికి పేద విద్యార్థులకు ఎన్నో రకాలుగా ఉపయోగపుతూ అనేక దేవాలయాలు అన్నదాన ఉనికి వారి వంతు వారు సేవ చేస్తూరీ అనేకసార్లు గుర్తుంచుకుంటే వారి కుటుంబం ఎప్పుడు నిండు నూరేళ్ళు ఉండాలని పబ్బతి వారి అంటే మధిర అనే విధంగ్గా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అనేక మందికి ఆదర్శంగా ఉంటూ ఇలాంటి ప్రథమ వర్ధంతి లో మన మధ్య లేకపోయిన్నా వారి గుర్తించుకున్టే విధంగా సేవ చేసిన మోహన్ రావుశ్రీనివాస్ రాజ్యలక్ష్మి ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న ప్రముఖులు ప్రజ్ఞా ప్రతినిధులుఆర్య వైశ్యులు నివాళులు అర్పించి వారి కుటుంబానికి నియోజకవర్గంలో మేమందరం ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో రంగా వెంకటేశ్వర్లు, ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు,కట్టా గాంధీ, మాధవరపు నాగేశ్వరరావు, వేముల తిరుపతిరావు, దేవిశెట్టి రంగారావు, రంగా హనుమంతరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, రంగా శ్రీనివాసరావు, కపిలవాయి జగన్ మోహన్ రావు, మధిర సేవా సమితి కమిటీ అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు , సెక్రటరీ,మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, కోశాధికారి యర్రా లక్ష్మణ్ పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించినారు వక్తలు మాట్లాడుతూ మోహన్ రావు శ్రీనివాస రావు ఆశయాలు నెరవేరాలని వారు చేపట్టిన ఎన్నో సేవా కార్యక్రమాలు నియోజవర్గ ప్రజలు మధిర పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని, వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కొనియాడారు

## తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ నే



ఇబ్రహీంపట్నం మార్చి తేది 2 ప్రజాపాలన ప్రతినిధి:మే ఆరో తేదీన వరంగల్ లో జరగబోయే రైతు సంఘర్షణ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏ ఐ సి సి రాహుల్ గాంధీ రానున్నారు. కాబట్టి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు ఈ సభకు రావాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల సంతోష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ. ఈరోజు కెసిఆర్ చేస్తున్నటువంటి పాలనను ప్రభుత్వాన్ని ఎండగట్టడం కొస%శీ% మేడలు వంచే విధంగా కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మళ్లీ విజృంభిస్తుంది అని. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక పథకాల తోటి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు పేదలకు భూములు పంచి ప్రజా సమస్యలపై నిరంతరం పని చేసినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. మరోపక్క కేసీఆర్ ప్రభుత్వం దౌర్జన్యాలకు దగుల్బాజీ లకు పాల్పడుతూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే విధంగా చూస్తున్నారని. మసి పూసి మారేడు కాయ ల వ్యవరిస్తుంది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడికి ఇండ్లు నిర్మించుకునే విధంగా సౌకర్యాలు కల్పించిందని. అదే విధంగా అంబులెన్స్ సౌకర్యం వితంతు పింఛన్ రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసేసి ప్రజలకు సౌకర్యం లేకుండా చేసిందని పేదవాడు కష్టాల్లో ఉన్నప్పుడు ఉపయోగపడని ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే నెంబర్వన్ చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన తెలిపారు. అందుకే ప్రజలు రేపు రాబోయే రోజుల్లో కేంద్రంలో కావచ్చు తెలంగాణలో కావచ్చు కాంగ్రెస్ పార్టీ మరింత విజృంభిస్తుంది అని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై పని చేసే విధంగా కృషి చేయాలని వరంగల్ లో జరిగే సభను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ కు రోజులు దగ్గర పడుతున్నాయని. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజృంభణ అవుతుందని అని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మునుకుంట్ల సంతోష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవస్థానం, శివాలయం దాతల సహకారంతో అన్నదానం వితరణ





మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు రెండవ కాశీగా పిలవబడుతూ శివాలయంలో అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపిందిశుభ కృత నామ సంవత్సర వైశాఖ మాసం శుభాకాంక్షలతో ప్రతి సోమవారం శివాలయం నందు అన్నదానం జరుగును జరుగుతుంది ఆలయ కమిటీ చెప్పింది.ఈరోజు సోమవారం అన్నప్రసాదం వితరణ దాతలు పాపోలు సాయి శ్రీకర్ "పుట్టినరోజు" సంధర్భంగాతల్లి తండ్రులు:రామ్మోహన్ రావు లేటు వెంకట దుర్గ ,హైదరాబాద్భావన లక్ష్మీ జ్ఞాపకార్థం,కూతురు లింగంపల్లి వెంకాయమ్ దాతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాలయం లో ఈ రోజు అన్నదానం చేయడం వల్ల ఆ శివయ్య కృపకు పాత్రులు అవుతావని వారు తెలిపారు ఆలయ చైర్మన్ శ్రీ వంకాయలపాటి నాగేశ్వరావు, ధర్మ కర్త పబ్బతి రమేష్, భక్తులు ములకలపల్లి వెంకట రమణ, మాలతి పూజారులు రాయప్రోలు వెంకట సత్యనారాయణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాలుగవ తేదీన కామ్రేడ్ కట్టెల కిష్టయ్య ప్రథమ వర్ధంతి జయప్రదం చేయాలి



ఇబ్రహీంపట్నం మార్చి2 ప్రజపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల పరిధిలో పోల్కంపల్లి గ్రామంలోసిపిఎం చెందిన కట్టెల కిష్టయ్య 4వ తేదీన కామ్రేడ్ కట్టెల కృష్ణయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా బహిరంగ సభ ఉంటుంది కాబట్టి ప్రజలు తండోపతండాలుగా కదలిరావాలని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి పంది ధనేశ్వర్ మాట్లాడుతూ కామ్రేడ్ కటెల కిష్టయ్య పోల్కంపల్లి గ్రామంలో పేదవాడి కుటుంబంలో పుట్టి ప్రజలకు సిపిఎం పార్టీ పోరాటాల వైపు ప్రజలను మళ్ళించే ఈ విధంగా ఎంతో కృషి చేశాడని ఈరోజు మన మధ్యలో లేనందున ఎంతో బాధగా ఉంది అని ఆయన తెలిపారు. కిష్టయ్య ప్రజలకు దున్నేవాడిదే భూమి కావాలని నినాదంతో పని చేశాడని అదేవిధంగా కూలి పోరాటాల్లో రేషన్ కార్డుల కోసం వృద్ధాప్య పింఛన్ల కోసం అనేక సమస్యల పైన సుదీర్ఘ పోరాటం చేసినటువంటి వ్యక్తి అని ఆయన అన్నారు. కట్టెల కిష్టయ్య ప్రథమ వర్ధంతి జరుగుతుంది కాబట్టి మండలంలో ఉన్నటువంటి ప్రజలు ఈ బహిరంగ సభకు రావాలని ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి పంది ధనేశ్వర్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గా ప్రజానాట్యమండలి కళాకారులు చే సాంస్కృతిక కార్యక్రమాలు వీర తెలంగాణ నాటకం కళాకారులచే ప్రదర్శించబడుతుంది. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని దనేశ్వర్ కోరారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు తెలిపిన ఎండి ఫిరోజ్



ఇబ్రహీంపట్నం మార్చి తేది 2 ప్రజాపాలన ప్రతినిధి :రంజాన్ వేడుకలు పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో పలు మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు గత రెండు సంవత్సరాల నుండి కరోనా నేపథ్యంలో రంజాన్ పూర్తిస్థాయిలో నిర్వహించలేక పోయామని ఈ ఏడు అందరం నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ నాయకులు ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం త్యాగానికి మానవత్వానికి ప్రతీక అని మహమ్మద్ ప్రవక్త ఖురాన్ ని భూమిపై వదిలిన రోజు అలాగే ప్రపంచవ్యాప్తంగా ఇస్లాం మంచి సందేశం ఇవ్వడం కోసమే ఈ రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష తో పాటు జాగారం జరుపుకుంటామని ఈ సందర్భంగా పేదలకు వృద్ధులకు రంజాన్ పండుగ ఈ సందర్భంగా కొంతమేరకు సహాయం చేశారు. ఇబ్రహీంపట్నం 20వ వార్డు కౌన్సిలర్ సుల్తానా బేగం మక్బుల్ రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతిభ చాటుతున్న బంజారా యువత



మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుమధిర పట్టణ బంజరా కాలనీ యువత తనదైన శైలిలో ఎప్పటికి అప్పుడు ప్రతిభ చాటుతునే ఉన్నారు, ఇటీవలే తీసిన సెవెన్ అనే లఘుచిత్రం అనేక ప్రశంసలు అందుకుంది, మరల తమ టాలెంట్ కు తగ్గట్టుగా వాయిస్ ఆఫ్ మగువ అనే లఘు చిత్రం రూపొందించి మళ్ళీ సత్త చాటుతున్నారు,ఈ చిత్రం ఒక అమ్మాయి సమాజంలో ఏదురుకుంటున్న సమస్యలు,తాను వాటిని ఎలా అదిగమించిందో అనే విషయాలు చక్కగా చిత్రికరించరు డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ కెమెరామెన్ బాజి మరియు ఈ కథకి డైలాగ్ రైటర్ గా కోటేశ్వరరావు చక్కగా వ్రాసారని ఈ చిత్ర ప్రొడ్యూసర్ షేక్ నజీర్ తెలిపారు. ఈ చిత్ర ట్రైలర్ ను రమజాన్ పండుగ సందర్భంగా చిత్ర బృందం తమ యూట్యూబ్%శ్రీ% ఛానల్ జాకీర్ సాయంత్రం 7 గంటలకు విడుదల చేయనున్నారు.

## భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మధిర మే 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పలు వైద్యశాలలో చికిత్స చేయించుకొని ఆర్థిక సహాయం కొరకుసీఎం రిలీఫ్ ఫండ్ కోసంమధిర శాసనసభ్యులు గౌరవనీయులు లిమల్లు భట్టి విక్రమార్క ద్వారా సిఫారస్ చేసుకోగా లిభట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈరోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్‌లి చేతుల మీదగా అందజేయడం జరిగింది.లబ్ధిదారుల వివరాలుడి.అరుణ కుమారి కుటుంబరావు జీలుగుమాడు. 11,500 రూపాయల చెక్కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు లిషేక్ జహంగీర్‌లి కాంగ్రెస్ నాయకులు లిమైలవరపు చక్రిలి లిపుట్టా పుల్లారావులి మొదలగువారు పాల్గొన్నారు.

## వ్యర్థాలనుండిఅద్భుతాలు సృష్టించొచ్చు: మంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేట: వ్యర్థాలు ఎప్పటికీ వృధా కాబోవు అని వాటినుండి అద్భుతాలు సృష్టించొచ్చు అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. వృధా అనుకున్న వస్తువుల గురించి ఒక్కసారి లోతుగా అధ్యయనం చేయగలిగితే అదే మరో వస్తువుకు ముడి సరుకుగా మారుతుందని ఆయన తెలిపారు. సూర్యాపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నుండి తయారు చేసిన ఆక్యుపేజర్ బోర్డ్స్,ఇటుకలు,టైల్స్ ను మంత్రి జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు. వ్యర్థం అనుకున్న దాంట్లో నుండి అద్భుతాలు సృష్టించిన సూర్యాపేట పురపాలక సంఘాన్ని ఆయన అభినందించారు. ఇప్పటికే వాడి పారేసిన ప్లాస్టిక్ కవర్లను రీ-సైక్లింగ్ చేస్తున్న సూర్యాపేట మున్సిపాలిటీ ఆ ముద్దలను హెచ్ డి పి యి పైప్ ల తయారీకి అమ్మి ఆదాయం సమకూర్చుకోవడం అభినందనీయమన్నారు.ఇప్పుడు తాజాగా మరో అద్భుతాన్ని సృష్టించిన సూర్యాపేట పురపాలక సంఘం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లతో ఆక్యుపేజర్ బోర్డ్స్,ఇటుకలు,టైల్స్ తయారు చేయడం స్వాగతిస్తున్నామన్నారు.యింకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, కమిషనర్ రామంజుల్ రెడ్డి,స్వచ్ఛ సర్వేక్షన్ అంబాసిడర్ పెద్ది రెడ్డి గణేష్, కౌన్సిలర్ లు చింతల పాటి భరత్ మహాజన్ ,ఎస్.కె.తాయెర్,బండారు రాజా,మున్సిపల్ డి.ఇ సత్యరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,బండి జనార్దన్ రెడ్డి,రాజిరెడ్డి,ఎన్విరాన్ వెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ 3 ట్రైలర్ అప్డేట్ వచ్చిందోచ్..!



సూపర్ హిట్ మూవీ ఎఫ్ 2కు సీక్వెల్ గా రూపొందిన ఎఫ్ 3 సినిమా ను మే 27న విడుదల చేసేందుకు సర్వం సిద్ధం అయ్యింది. వెంకటేష్ మరియు వరుణ్ తేజ్ హీరోగా రూపొందిన ఈ సినిమా లో హీరోయిన్స్ గా తమన్నా మరియు మెహ్రీన్ లు నటించారు. ఎఫ్ 2 లో మాదిరిగానే ఎఫ్ 3 లో అవే పాత్రలను కంటిన్యూ చేస్తున్నారు. కథ విషయంలో మాత్రం ఎఫ్ 2 కు మరియు ఎఫ్ 3 కి సంబంధం ఉండదు అంటూ మొదటి నుండే యూనిట్ సభ్యులు చెబుతున్నారు. గత ఏడాదిలోనే ఈ సినిమాను అనుకున్నా కూడా కరోనా వల్ల ఆలస్యం అయ్యింది. ఎట్టకేలకు సినిమా విడుదలకు సిద్దం అయిన నేపథ్యంలో సగటు తెలుగు సినీ ప్రేమికులు ప్రేక్షకులు ఎఫ్ 3 కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుంది. ఈ సమయంలో సినిమా ట్రైలర్ ను విడుదల చేసేందుకు సిద్దం అయ్యారు. సినిమా ట్రైలర్ ను ఈనెల 9న విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. ట్రైలర్ దాదాపుగా మూడు వారాల ముందుగానే విడుదల చేయబోతున్న నేపథ్యంలో ఓ రేంజ్ లో ఎఫ్ 3 కి ప్రమోషన్స్ చేసే అవకాశాలు ఉన్నాయంటూ తెలుస్తోంది. అనీల్ రావిపూడి ఇప్పటి వరకు అపజయం అంటూ ఎరగలేదు. అందుకే ఆయన ఎఫ్ 3 తో మరో విజయాన్ని సొంతం చేసుకుంటాడనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ 2 సినిమా లో వెంకటేష్ మరియు వరుణ్ తేజ్ లు తమ కామెడీ యాంగిల్ ను ఫుల్ గా చూపించారు. ఎఫ్ 3 లో అంతకు మించి అన్నట్లుగా కామెడీ ఉంటుందనే నమ్మకంను ప్రేక్షకులు వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాలో అదనంగా సునీల్ కూడా ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. ఆయనది దాదాపుగా హీరో రోల్ అనే వార్తలు కూడా వస్తున్నాయి. వెంకటేష్ మరియు వరుణ్ తేజ్ మల్టీ స్టారర్ సినిమా తప్పకుండా మరో విజయాన్ని సొంతం చేసుకుని మరిన్ని మల్టీ స్టారర్ సినిమాలకు ఆజ్యం పోస్తుందనే నమ్మకంను వ్యక్తం చేస్తుంది. హీరోలుగా ఇమేజ్ లను పక్కకు పెట్టి మంచి ఎంటర్ టైన్మెంట్ ను ఎఫ్ 2 సినిమాలో ఇచ్చిన వెంకటేష్ మరియు వరుణ్ తేజ్ లు ఎఫ్ 3 లో అంతకు మించి ఎంటర్ టైన్మెంట్ ను అందిస్తారనే ఆశిద్దాం. ట్రైలర్ విడుదల తర్వాత సినిమా పై అంచనాలు మరింతగా పెరుగుతాయేమో చూడాలి.

## మహేష్ కి పోటీగా డైలాగ్స్ చెప్పిందట !



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా పరశురామ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'సర్కారు వారి పాట'. ఈ నెల 12న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కాబోతుంది. అందుకే, మేకర్స్ ప్రమోషన్స్ ను స్పీడప్ చేశారు. కాగా ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ నుంచి తాజాగా ఒక క్రేజీ అప్ డేట్ వచ్చింది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న కీర్తి సురేష్ తన పాత్రకి డబ్బింగ్ పూర్తి చేసింది. కీర్తి సురేష్ ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తెలియజేసింది. పైగా దర్శకుడు పరశు రామ్, తమన్ లతో తాను దిగిన ఫోటోను కూడా ఆమె పోస్ట్ చేసింది. కీర్తి సురేశ్ ఈ సినిమా కోసం అత్యంత సహజంగా తన వాయిస్ ను ఇచ్చిందట. కాగా భారత బ్యాంకింగ్ రంగాన్ని కదిలించిన భారీ కుంభకోణాల చుట్టూ ఈ సినిమా కథ కేంద్రీకృతమైందని.. సినిమాలో హీరో ఫాదర్ పాత్ర బ్యాంకు ఉన్నత అధికారి అని తెలుస్తోంది. తన తండ్రిని మోసం చేసి వేలాది కోట్ల ఎగవేసిన ఓ బిజినెస్ మెన్ నుంచి ఆ డబ్బు మొత్తాన్ని తిరిగి రాబట్టడానికి మహేష్ ఎలాంటి ప్రయత్నాలు చేశాడు, ఈ క్రమంలో మహేష్ వేసే ప్లాన్స్ ఏమిటి ? అనే అంశాల చుట్టూ సినిమా నడుస్తోందని తెలుస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీస్, 14 రీల్స్ ప్లస్ బ్యానర్స్ తో పాటు మహేష్ బాబు తన సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటర్‌టైన్మెంట్స్ పై ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

# మాస్ మహారాజా కు స్టార్ డైరెక్టర్ షాకిస్తాడా?



మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఆచార్య' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చింది. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించిన ఈ చిత్రంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఈ సినిమా ఫలితంతో అభిమానులు తీవ్ర అంతృప్తితో వున్నారు. దాదాపు బాస్ సినిమా కోసం రెండేళ్ల నిరీక్షణ వృధా అయిందంటూ కామెంట్ లు చేస్తున్నారు. ఇక ఈ సినిమా విషయంలో యాంటీ ఫ్యాన్స్ చేస్తున్న రచ్చ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఈ సినిమా ఫలితంతో చిరుతో సినిమాలు నిర్మిస్తున్న చాలా మంది ప్రొడ్యూసర్స్ భయపడుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం నాలుగు చిత్రాల్లో నటిస్తున్నారు. ఇందులో బాబి డైరెక్ట్ చేస్తున్న మూవీ కూడా వుంది. వైజాగ్ పోర్ట్ నేపథ్యంలో సాగే హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఇది. ఈ చిత్రానికి 'వాల్తేరు వీరయ్య' అనే టైటిల్ ని ఫైనల్ చేయబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రంలోని తన క్యారెక్టర్ పేరుని రివీల్ చేసి సినిమా టైటిల్ పై చిరు క్లారిటీ ఇచ్చేశారు. ఇందులోని కీలక పాత్రలో మాస్ మహారాజా రవితేజ నటించబోతున్నారు. సినిమాలో చిరుకు తమ్ముడిగా మాస్ రాజా పాత్ర వుంటుందని తెలిసింది. ఈ క్యారెక్టర్ కోసం రవితేజ అక్షరాలా 16 కోట్లు డిమాండ్ చేశారట. అయితే తాజా సినిమా ఫలితంతో చిత్ర బృందం తన ప్లాన్ ని మార్చుకుంటోందని చెబుతున్నారు. బడ్జెట్ రిస్క్ దృష్ట్యా ఈ సినిమా కు రవితేజ ప్లేస్ లో మారో హీరోని తీసుకోవాలని తద్వారా బడ్జెట్ ని తగ్గించుకోవాలనే ఆలోచనలో మైత్రీ మూవీ మేకర్స్ దర్శకుడు బాబి అలోచిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా వుంటే ఇప్పటికే ఈ మూవీ కోసం డేట్స్ ని ప్లాన్ చేసుకున్న రవితేజ త్వరలోనే సెట్స్ లోకి రావాలనుకుంటున్నాడట. కానీ మేకర్స్ మాత్రం ఆయనని పక్కన పెట్టి మరో హీరోతో వెళ్లాలనే ఆలోచనలో వున్నట్టుగా ప్రచారం జరుగుతోంది. ఏది నిజం? ఏది అబద్ధం అన్నది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా దీనిపై క్లారిటీ ఇవ్వాల్సిందే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. దర్శకుడు బాబీ మాత్రం రవితేజ స్థానంలో సూటయ్యే నటుడి కోసం అన్వేషణ మొదలు పెట్టారట. భారీ స్థాయిలో తెరకెక్కనున్న ఈ చిత్రంలో చిరుకు జోడీగా శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాతో పాటు ప్రస్తుతం మలయాళ హిట్ ఫిల్మ్ 'లూసీఫర్' ఆధారంగా మోహన రాజా రూపొందిస్తున్న 'గాడ్ ఫాదర్' తమిళ హిట్ చిత్రం 'వేదాలం' ఆధారంగా మెహెర్ రమేష్ రూపొందిస్తున్న 'భోళా శంకర్' చిత్రానల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఇవి చిత్రీకరణ దశలో వున్నాయి. వీటిలో పాటు మరి కొన్ని చర్చల దశలో వున్నాయి.

# వికీ పీడియాని ఏకేసిన వివేక్ అగ్నిహొత్రి



ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం ది కాశ్మీరి ఫైల్స్ దేశ వ్యాప్తంగా ఎంతటి సంచలనం రేపిందో చెప్పాల్సిన పనిలేదు. 1990 వలసల నేపథ్యంలో కాశ్మీరీ పండిట్లపై జరిగిన దురాగతాలకు దర్శకుడు వివేక్ అగ్నిహొత్రి అద్భుతమైన దృశ్యరూపం ఇచ్చారు. సినిమా ఆద్యంత ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిందింది. సినిమాలో ప్రతీ పాత్రని అద్భుతంగా ఆవిష్కరించారు. పాత్రల మధ్య ఎమోషన్ సినిమాకి ప్రధాన అస్సెట్ గా నిలిచింది. విమర్శకులు సైతం మెచ్చిన గొప్ప చిత్రంగా నిలిచింది. అయితే ఈ సినిమాపై విమర్శలు అదే స్థాయిలో వచ్చాయి. కొంత మంది సినిమాని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అటుపై ఐఎండీబీ రివ్యూ రేటింగ్ విషయంలో కిందా మీద చేసింది. ముందు ఎక్కువ రేటింగ్ ఇవ్వడం..తర్వాత తగ్గించడం చేసింది. ఓ సెక్షన్ ఆడియన్స్ సినిమాపై విమర్శలు గుప్పించారు. అయితే ఈ విమర్శలు వేటిని అంత ఈజీగా వదిలిపెట్టలేదు. ఎప్పటికప్పుడు తనదైన శైలిలో కౌంటర్లు వేసి నోళ్లు మూయించారు. అటువైపు నుంచి ఎలాంటి రిప్లై లేకుండా ధీటైన సమాధానాలు ఇవ్వడంలో వివేక్ సక్సెస్ అయ్యారు. ఈ నేపథ్యంలో వివేక్ ప్రముఖ వెబ్ సైట్ వికీపీడియాని కూడా విడిచిపెట్టలేదు. ట్విటర్ వేదికగా వికీ పై వివేక్ విరుచుకుపడ్డారు. ప్రియమైన వికీపీడియా..ఇస్లామోఫోబియా..ప్రచారం..మతోన్మాదం మొదలైన పదాల్ని జోడించడం మర్చిపోయారు. మీరు మీ సెక్యులర్ భావాలను చూపడంలో విఫలమవుతున్నారు. త్వరపడండి.. ఇంకా ఎడిట్ చేయండి అంటూ ట్వీట్ లో వివేక్లల ధ్వజమెత్తారు. ట్విటర్లో తన సినిమా గురించి తప్పుడు ప్రచారం ఉందనే కారణంతోనే వివేక్ ఇలా ప్రతిదాడికి దిగినట్లు తెలుస్తోంది. వికీలో ఉన్న సినిమా సమాచారాన్ని వివేక్ షేర్ చేసారు. 2022లో వివేక్ అగ్నిహొత్రి రచనా- దర్శకత్వం వహించిన భారతీయ హిందీ-భాషా డ్రామా చిత్రం 'ది కశ్మీరీ ఫైల్స్'. ఈ చిత్రం వివాదాస్పద కాశ్మీరీ హిందువుల వలసల చుట్టూ కేంద్రీకృతమై కల్పిత కథాంశంతో తెరకెక్కింది. 1990వ దశాబ్దంలో నిర్వాసితులపై మారణ హోమం జరిగినట్లు కల్పిత గాథలను చూపిస్తుంది. ఇది అసంపూర్ణం..అసంబద్దంగా ఉంది. అందుకే వివేక్ తనదైన శైలిలో వికీపీడియాపై ఎటాక్ చేసినట్లు తెలుస్తోంది. ఇక వివేక్ అగ్ని హొత్రి తదుపరి మరో సంచలనాత్మక ఫైల్స్ తో ముందుకొస్తున్న సంగతి తెలిసిందే. ది ఢిల్లీ ఫైల్స్ పేరుతో ఈ చిత్రాన్ని తెరకెక్కించడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనుల్లో ఉన్నట్లు సమాచారం. మరి ఈసినిమా కూడా యధావిధిగా కొత్త నటీనటులతో తెరకెక్కిస్తారా? సీనియర్స్ ని ఆశ్రయిస్తారా? అన్నది చూడాలి.

# దిల్ రాజు హ్యాండుకున్న సెంటిమెంట్ ఇది



సినిమా రంగంలో సెంటిమెంట్ లకు పెద్ద పీట వేస్తుంటారు. ఇక్కడ ప్రాజెక్ట్ అనౌన్స్ మెంట్ దగ్గరి నుంచి ప్రతీదీ సెంటిమెంట్ ప్రకారం నడపాల్సిందే. ఎంత పెద్ద స్టార్ అయినా. అప్ కమింగ్ హీరో అయినా.. స్టార్ ప్రొడ్యూసర్ అయినా.. స్టార్ డిస్ట్రి బ్యూటర్ అయినా ఇదే పంథాని పాటిస్తూ వుంటారిక్కడ. అయితే చాలా వరకు సినిమా రిలీజ్ లతో పాటు వాటి ఫలితాలు కూడా సెంటిమెంట్ ని గుర్తుచేస్తుండటం గమనార్హం. అంతే కాకుండా కొంత మంది అడ్వాన్స్ లు కూడా ఇప్పుడు సెంటిమెంట్ గా మారడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇండస్ట్రీలో స్టార్ ప్రొడ్యూసర్స్ గా టాప్ డిస్ట్రిబ్యూటర్లుగా దిల్ రాజు శిరీష్లకు మంచి పేరుంది. వీరి తీసుకున్న ప్రతీ సినిమా సూపర్ హిట్టు.. బ్లాక్ బస్టర్ హిట్టే. గత కొంత కాలంగా నైజాం ఏరియాలో తిరుగులేని ప్రొడ్యూసర్లా డిస్ట్రిబ్యటర్లుగా రాణిస్తున్నారు. వరుస భారీ చిత్రాలని డిస్ట్రిబ్యూట్ చేస్తూ తమదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వీరొకరికి అడ్వాన్స్ ఇస్తే ఇక కంటిన్యూ చేయాల్సిందేనంట. అలా కాకుండా అడ్వాన్స్ తిరిగిచ్చేస్తే ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టేయడం ఖాయం అని ఓ సెంటిమెంట్ వుందని స్వయంగా దిల్ రాజు సోదరుడు శిరీష్ చెప్పడం విశేషం. ఈ విషయాన్ని మృగరాజు నుంచి ఆచార్య వరకు అనేక సినిమాలు రుజువు చేశాయని చెప్పడం ఆసక్తికరంగా మారింది. నైజాంలో గత కొన్నేళ్లగా ఏ సినిమా డిస్ట్రిబ్యూట్ చేయాలన్నా ముందు వినిపించే పేరు వీరిదే. అయితే ఈ మధ్య వీరికి పోటీ మొదలైంది. వీరు ఏ భారీ సినిమాని రిలీజ్ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారో వారికి ఎదురుగా వెళ్లి వాళ్ల కంటే ఎక్కువ మొత్తం కోట్ చేస్తున్నారు వరంగల్ శ్రీను. ఇటీవల మెగాస్టార్ చిరంజీవి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటించిన భారీ చిత్రం ఆచార్య. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 29న విడుదలై డివైడ్ టాక్ ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఫ్యాన్స్ ఈ సినిమా తీవ్రంగా నిరుత్సాహపరిచింది. అయితే ఈ మూవీని నైజాం లో డిస్ట్రిబ్యూట్ చేయడం కోసం దిల్ రాజు 30 కోట్లు అడ్వాన్స్ గా ఇచ్చారట. అయితే అంతకు మించి ఇస్తానంటూ పోటీకి దిగిన వరంగల్ శ్రీను ఈ చిత్ర నైజాం హక్కుల కోసం ఏకంగా 42 కోట్లు కోట్ చేసి సొంతం చేసుకున్నారు. ఇందులో 36 కోట్లు నాన్ రిఫండబుల్ అమౌంట్. దిల్ రాజుపై రివేంజ్ తీర్చుకోవడానికి మాత్రమే ఈ సినిమాకు పోటీపడి మరీ 42 కోట్లు కోట్ చేసి నైజాం హక్కుల్ని సొంతం చేసుకున్నాడు వరంగల్ శ్రీను. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఆచార్య అనూహ్యంగా చేదు ఫలితాన్ని అందించి ఒక్కసారిగా షాకిచ్చింది. దీంతో రివేంజ్ ఏమో కానీ వరంగల్ శ్రీను ఈ దెబ్బతో 50 శాతం నష్టాలని ఎదుర్కొనే పరిస్థితి ఎదురవుతున్నట్టుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రివేంజ్ కోసం తొందరపడి వరంగల్ శ్రీను బుక్కయ్యాడని లక్కీగా దిల్ రాజు సేవ్ అయ్యాడని ఇండస్ట్రీలో చెప్పుకుంటున్నారు. దీంతో చాలా మంది ఆచార్య ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని దిల్ రాజు హ్యాండ్ అంటే అంతే మరి అంటూ కామెంట్ లు చేస్తున్నారట.


PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
| --- | --- | --- | --- |
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989